


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు 11


### ఎల్బీనగర్‌లో హెచ్ఆర్‌సిఎస్ ఇండియా.కామ్

## ఉచిత ప్లాట్ ఫారమ్ ఆవిష్కరణ

- ప్రారంభించిన హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాద్
- ప్రాపర్టీ కొనుగోలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- సామాన్యుడు కూడా సొంతింటి కలను నిజం చేసుకోవాలి
- ప్రాపర్టీ కొనుగోలు దారులకు హెచ్ఆర్‌సిఎస్ ఇండియా ఉచిత సేవలు హర్షణీయం
- హెచ్ఆర్‌సిఎస్ఇండియా.కామ్ ప్రారంభోత్సవంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్
- హెచ్ఆర్‌సిఎస్ఇండియా. కామ్ పాపర్టీ కొనుగోలు దారులకు మార్గనిర్దేశం చేసే ఉచిత పారదర్శక వేదిక : హర్షవర్ధన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రియల్ ఎస్టేట్ ఆస్తుల నిష్పాక్షికమైన, చట్టపరమైన, రుణ సమాచారాన్ని అందించే ఉచిత ఆన్‌లైన్ ప్లాట్ పారమ్ గురువారం ఎల్బీనగర్‌లో ఆవిష్కరణ జరిగింది. ఎల్బీనగర్‌లోని హెచ్ఆర్‌సిఎస్ఇండియా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హైడ్రా కమీషనర్ ఎ.వి. రంగానద్ ముఖ్య అతిధిగా హాజరై ఈ ఉచిత ఆన్‌లైన్ పాట్ ఫారమ్ ను సంస్థ సి.ఈ.ఓ హర్షవర్ధన్‌రెడ్డి తో కలిసి ప్రారంభించారు. 21 సంవత్సరాల అనుభవంతో హైదరాబాద్‌కు చెందిన హెచ్ఆర్‌సిఎస్ ఇండియా, రెరా సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ ఈ ప్లాట్ ఫారమ్ ఆస్తుల మిగతా 2లో

### నియోజకవర్గంలోని అన్ని కూడళ్లను

## అభివృద్ధి చేసి సుందరీకరిస్తాం

**పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జంక్షన్,నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తా ల వద్ద చేపట్టిన సుందరికరించి, విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడళ్లను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కూడలి ని సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించు కోవడం చాలా సంతోషకరం గా ఉందనీ అన్నారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగింది, ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా మిగతా 2లో

### వేసవి సెలవుల్లో అంగన్‌వాడి బాట

## ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వేసవి సెలవుల్లో అంగన్‌వాడి బాట ప్రత్యేక కార్యక్రమంను చేపట్టి అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా హిమాయత్‌నగర్ సెక్టార్ నాంపల్లి ప్రాజెక్టులోగల భీమా మైదాన్ అంగన్‌వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని చేట్టి కేంద్రాలకు ఏక్కువ మంది పిల్లలు వచ్చేవిధంగా ప్రతి టీచర్,ఆయాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని,పిల్లలు ఆటల సమయంలో ఆట పరికరాలతో గడిపేవిధంగా చూడాలని,ప్లాస్టిక్ టెబుల్స్,చైర్స్‌తోపాటు ఆట వస్తువులు అందించే దిశగా ప్రతిపాదనలు అందించాలన్నారు. కేంద్రానికివచ్చే పిల్లలు కేంద్రంలోని పిల్లలకు అందించే మిల్క్,బాలామృతం, గుడ్లు,బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సి.డి.పి.ఓ.,సూపర్‌వైజర్లతోకల్సి గర్భిణీలకు సీమంతాల కార్యక్రమంలో పాల్గొని వారికి సారె కానుకలు ,పిల్లలకు బాలామృతం తినిపించారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఓ. అక్కేశ్వర్‌రావు, తహసిల్దార్ సంధ్యారాణి,సి.డి.పి.ఓ. కృష్ణ చైతన్య, సూపర్‌వైజర్ బాల,డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ భతర్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణంపై

## చర్యలు తీసుకోవాలని వినతి

- నిబంధనలు పాటించకుండా చేపడుతున్న నిర్మాణంపై ఫిర్యాదు
- ఫిర్యాదుల చేసినా అధికారులు పట్టించుకోవటం లేదు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు



కాప్రా:మేజర్ న్యూస్:కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ హనుమాన్ నగర్ కాలనీలో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని పలు మార్లు సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని కాలనీ వాసి కె.అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం కమలానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు మిగతా 2లో

## జి.వో.129ను సవరణ చేసి రద్దయిన ప్రతి వి.ఆర్.ఓ.లను షరతులు లేకుండా తిరిగి

# రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి : గోల్కొండ సతీష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ ఎంప్లాయిస్ జే.ఏ.సి. ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ మంత్రులు డి.శ్రీధర్‌బాబు,డి.అనసూయ సీతక్కా గారినికల్సి,రద్దయిన వి.ఆర్.ఓ.ల సమస్యలను పరిష్కరించాలని, రెవెన్యూ శాఖద్వారా జారీచేసిన జీవో 129ను సవరించి,రద్దయిన ప్రతి వి.ఆర్.ఓ.లను ఏలాంటి షరతులు లేకుండా యధావిధిగా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని రాష్ట్ర ఉద్యోగ జే.ఏ.సి. ఛైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రెటరి జనరల్ ఏలూరి శ్రీనివాసరావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలంగాణ వి.ఆర్.ఓ. జే.ఏ.సి.ఛైర్మన్ గోల్కొండ సతీష్ తెలిపారు. ఈ మేరకు జారీ చేసిన పత్రిక ప్రకటనలో గోల్కొండ సతీష్ మాట్లాడుతూ సుమారు 20ఏళ్ళ అనుభవం కలిగిన వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకుంటూ,వారిర గత సేవను పరిగణలోకి తీసుకోకుండా సర్వీసును జీరో చేయడం రాజ్యాంగ విరుద్ధమని,ఇది ఎఫ్.ఆర్.రూల్స్‌కు పూర్తిగా విరుద్ధమన్నారు. జి.వో. 129 సవరణవల్ల ప్రభుత్వానికి ఏలాంటి అదనపు ఆర్థిక భారం పడదని,చినన చిన్న సాంకేతిక లోపాలను సవరించడంద్వారా రద్దయిన వి.ఆర్.ఓ.లు మరింత చురుకుగా సేవలు అందిస్తారని,రాష్ట్ర ముఖ్యమంత్రిగార్కి,రాష్ట్ర రెవెన్యూ మంత్రి గారిని కోరారు. జే.ఏ.సి. పేరుతో నకిలీ నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ,జిల్లాల్లో తిరుగుతూ డబ్బాలు కొట్టించుకోవడం మానుకోవాలని, తెల్ల బట్టలపై వ్యాఖ్యలు చేసి,అవమానించడం వారికి తగదన్నారు. 2022లో రద్దయిన వి.ఆర్.ఓ.లు హైకోర్టును ఆశ్రయించి,డబ్ల్యు.పి. నెం.31725 ద్వారా స్టే ఆర్డర్‌ను తీసుకురావడం జరిగిందని,కోర్టు కేసులు పెండింగ్‌లోనున్న,తీర్పు రాకముందే నూతన వ్యవస్థ రావడం సంతోషించామని,కాని ఆ వ్యవస్థలో 129 జీ.వో.ద్వారా రద్దయిన ప్రతి వి.ఆర్.ఓ.కు నష్టం వాటిల్లుతుందని, న్యాయస్థానంలో ఉన్న కేసులను పరిగణలకి తీసుకుని, 129 జీ.వో.ను సవరణ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులను కల్సి వినతిపత్రం అందజేసిన వారిలో మారం జగదీశ్వర్‌రావు, ఏలూరి శ్రీనివాసరావు, ముజీబ్ హుస్సేనీ,సత్యనారాయణ మణిపాల్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్,కృష్ణా యాదవ్,రామారావు,జే.ఏ.సి. సెక్రెటరి జనరల్ హెచ్.సుధాకర్‌రావు, అదనపు సెక్రెటరి జనరల్ పి. నరేష్ తదితరులు ఉన్నారు.

## కులమతాలకు అతీతంగా ఈద్ మిలాప్ కార్యక్రమంలో...పాల్గొనడం సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే గాంధీ




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో జమైత్ ఉల్ అన్సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం తర్వాత ప్రతీ ఏడాది ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా నిర్వహించే ఈద్ మిల్వాలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈద్ మిలాప్ జరుపుకుంటారని అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్ర భుత్వం ఎన్నో కార్యక్రమాలకు చేపడుతోందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జమయిత్ ఉల్ అన్సార్ శేరిలింగంపల్లి ఈద్ మిలాప్ సెలెబ్రేషన్స్ ప్రెసిడెంట్ మసూద్ అలీ మహ్మద్ ,జనరల్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ ఉల్ హాక్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అక్రముద్దీన్, మహ్మద్ జాఫర్ అహ్మద్, ట్రెజరర్ మహ్మద్ షబీర్ అహ్మద్ మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్, అంజాద్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన రైల్వే టి.టి.ఐ. జకపల్లి శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించిన ఆత్మీయ రైల్వే ఉద్యోగులు-ఆత్మీయ స్నేహితులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత 35 ఏళ్ళపాటు దక్షిణ మధ్య రైల్వేలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన రైల్వే టి.టి.ఐ. జకపల్లి శ్రీనివాస్‌ను,తోటి టి.టి.ఐ.లు,ఉద్యోగులు, స్నేహితులు,ఆత్మీయులుకల్సి ఆయనను ఘనంగా సత్కరించారు. జకపల్లి శ్రీనివాస్ తన విధి నిర్వహణలో అధికంగా సికింద్రాబాద్ డివిజన్ గుంటూరు,విజయవాడ,బల్లార్షా,వాడీ డివిజన్లలో విధులు నిర్వహించి,రైల్వే అధికారులనుంచి ప్రశంసలు అందుకున్నారు. టి.టి.ఐ.జకపల్లి శ్రీనివాస్ పదవి విరమణ చేసిన నేపథ్యంలో సికింద్రాబాద్‌లోని రైల్వే కళా రంగ్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేకంగా పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డు టి.టి.ఐ.(ఎస్.ఈ.)సముద్రాల అనిల్‌కుమార్ ముదిరాజ్,డా. ఎన్. మూర్తి,ఎన్. సూర్యప్రకాష్,పి.ఆర్.డి.పి. సూపరింటెండెంట్ 2 ఎం. నారాయణ ముదిరాజ్,డి.బి. శ్రీనివాస్,సిటిఐ రైల్వే,టి. గోపాల్,టి.టి.ఐ.,వాకటి బాల్‌రాజ్ ముదిరాజ్,దేవాదాయ శాఖ మాజీ ఈ.ఓ. పి. నర్సింగ్‌రావుతోపాటు బంధు,మిత్రులువిచ్చేసి,జకపల్లి శ్రీనివాస్‌ను మనసారా ఆశీర్వదించి, ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జకపల్లి శ్రీనివాస్ తన 35ఏళ్ళ విధి నిర్వహణలో రైల్వే శాఖకు ఏనలేని సేవలు అందించి,ఎంతో మంచి పేరును తెచ్చుకున్నారని, ఆయన పదవీ విరమణ పొందినందుకు తమకు కాస్త బాధ కలగుతుందని,అయినప్పటికి, ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరిఅని,ఆయన ఇకనుంచి కుటుంబ సభ్యులతోకల్సి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జకపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను పదవి విరమణ అయినప్పటికి, తనపట్ల ఎంతో ఆప్యాయతను,అభిమానాన్ని చాటుకుని,రిటైర్ మెంట్ ఫంక్షన్‌కు ఎంతో ఉత్సాహంతో వచ్చిన ప్రతి ఒక్క ఆత్మీయులందరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జకపల్లి శ్రీనివాస్‌కు,ఆయన సతీమణి జకపల్లి ఇందిరా రాణికు,కుమారుడు జకపల్లి నిఖీల్‌తోపాటు తోటి ఆత్మీయ రైల్వే ఉద్యోగులు, తోటి స్నేహితులు,బంధు,మిత్రులతోకల్సి రిటైర్‌మెంట్ కేక్‌ను కట్‌చేసి,అందరికి తినిపించారు. అనంతరం అందరికి విందు ఏర్పాటు చేశారు.

# ఎల్బీనగర్‌లో హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా.కామ్ ఉచిత ప్లాట్ ఫారమ్ ఆవిష్కరణ

**మొదటి పేజి తరువాయి :**కొనుగోలు దారులు,విక్రతలు, వాటాదారులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఖచ్చితమైన, పారదర్శకమైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని, హెచ్‌ఆర్‌సిఎస్‌ఇండియా.కామ్ అనేది ఇటీవల కూల్చివేతల తర్వాత కొనుగోలుదారులలో విస్తృతంగా నెలకొన్న గందరగోళం, భయాన్ని పరిష్కరించడానికి రూపొందించిన మొట్టమొదటి ప్రయత్నం. చాలా మంది వారి ఆస్తి ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్ ) లేదా లేక్ బఫర్ జోన్ లో ఉందా అని ఖచ్చితంగా తెలియదు కాబట్టి ఈ సమాచార అంతరాన్ని తగ్గించడానికి, ప్రజలకు సమాచారం ఇవ్వడం కోసం మా ప్లాట్ ఫారమ్ రూపొందించబడిందని హెచ్‌ఆర్‌సిఎస్‌ఇండియా. కామ్ ఫౌండర్, సిఈఓ హర్షవర్ధన్ తెలిపారు. హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా మిషన్ హైదరాబాద్‌లో ఆస్తిని ఎక్కడ కొనుగోలు చేయాలనే దాని గురించి మీరు గందర గోళంలో ఉంటే లేదా ప్లాట్లు ఎఫ్‌టిఎల్ లేదా బఫర్ జోన్‌లో వస్తుందా అని ఆంధోలన చెందుతున్నవారి కోసం మేము హెచ్‌ఆర్‌సిఎస్‌ఇండియా.కామ్‌ని స్థాపించామని, ప్రజలకు మార్గనిర్దేశం చేయడానికి పూర్తిగా ఉచిత పారదర్శక వేదిక అని హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిల్డర్లు, బ్యాంకర్లు పాల్గొన్న ఈ కార్యక్రమం సందర్భంగా హైడ్రా కమీషనర్ ఏ.వి రంగనాద్ మాట్లాడుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మందగమనానికి హైడ్రాను నిందించడం అన్యాయమన్నారు. మార్కెట్‌లో స్థబ్దతకు హైడ్రా బాధ్యత వహించదని, హైడ్రా ఏర్పడకముందే చాలా వరకు అమ్ముడుపోని ప్లాట్లు ఉన్నాయని, ప్రజా ఆస్తులను రక్షించడం, పారదర్శకను నిర్ధారించడం మా పాత్ర అన్నారు. చట్టపరమైన స్పష్టత, రుణ పాదర్శకతను ఉచితంగా అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చినందుకు హెచ్‌ఆర్‌సిఎస్‌ఇండియా ను రంగనాద్ అభినందించారు. కొనుగోలు దారులకు సరైన ఆస్తి సరిపోలికను సురక్షితంగా కనుగొనడంలో సహాయ పడుతుందని చెప్పారు. సరస్సుల ఆక్రమణలను గుర్తించి, ఫుల్ ట్యాంక్‌లెవల్ గుర్తించేందుకు శాటిలైట్, రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగించేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని హైడ్రా యోచిస్తుందని కమీషనర్ తెలిపారు. త్వరలోనే హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా ఏర్పాటు కాబోతుందని వెల్లడించారు.

## నియోజకవర్గంలోని అన్ని కూడళ్లను అభివృద్ధి చేసి సుందరీకరిస్తాం



**మొదటి పేజి తరువాయి :**కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగిందన్నారు. పిల్లలు, వృా ఎద్ధులు ,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా , కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి కూడలిని ఒక పరిపూర్ణ రూపంలో అందుబాటులోకి తెస్తున్నాం.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వినతి

**మొదటి పేజి తరువాయి :**విషయాలను వెల్లడించారు.కాప్రా విలేజ్ సర్వే నెంబరు 322 ,323,354,360 లోని ప్లాటు నెంబరు 23 లో సెట్ బ్యాక్ లేకుండా చేపడుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గత ఏడాది నవంబర్ 30, నుంచి నేటి వరకు పలు మార్లు కాప్రా డిప్యూటీ కమిషనర్ ,మహానగర పాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇదే కాలనీలోని తన ప్లాటు నెంబరు 34 కు అంతరాయం కలిగేలా సెల్ బ్యాక్ లులేకుండా నిబంధనలను వదలి నిర్మాణం చేపట్టడంతో తన ప్లాటుకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ వెంటనే ప్లాటు నెంబరు 23లో నిర్మిస్తున్న నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అయితే ప్లాటు నెంబరు 23లో తన ప్రమేయం లేకుంగా తన పేరుతో అనుమతులు తీసుకుని చేపడుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని శంకర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.కాప్రా పట్టణ ప్రణాళికాధికారులు ప్లాటు పార్టీషన్ లేకుండానే అనుమతులు మంజూరు చేశారన్నారు.జీహెచ్ ఏంసీ కమిషనర్ కు ఇక్కడి అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాట్ నెంబరు 23లో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేదల జోలికి వస్తే సహించేది లేదు హెచ్చరించిన మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; సనత్ నగర్ లోని దాసారం లో సుమారు 300 కుటుంబాలు గత 30 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా బుధవారం కొందరు వ్యక్తులు తమ ప్రాంతానికి తమ అనుచరులతో వచ్చి గుడిసెలు ఖాళీ చేయాలని హెచ్చరించారు. దీంతో ఆందోళనకు గురైన వారు గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎన్నో సంవత్సరాల నుండి తాము ఇక్కడే ఉంటున్నామని, ఇప్పుడు తమను వెళ్లిపోవాలంటే ఎక్కడికి పోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రెవెన్యూ, పోలీసు, జిహెచ్ఎంసి తదితర శాఖల అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. పేదల జోలికి రాకుండా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. బాధితులతో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, కుమార్, వనం శ్రీనివాస్, దాసారం గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి : గుంటి లక్ష్మణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై సిలిండర్ ఏర్పాటు చేసి నినాదాలు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఇష్టం వచ్చినట్లు పెంచుతూ పెను భారాలు మోపు తుందని ఆయన ధ్వజమెత్తారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తోందని దుయ్యబట్టారు. గ్యాస్ సిలిండర్ పైన అదనంగా మరో 50 రూపాయలు పెంచిందని, పెట్రోల్, డీజిల్ ధరలు పదే పదే పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఒక వైపు ప్రపంచ మార్కెట్లో డీజిల్, పెట్రోల్ బ్యారెల్ ధరలు తగ్గు ముఖం పడుతుంటే, మన దేశం లో మాత్రం ఈ రకంగా అడ్డగోలుగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధర పెంచడం ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక నిర్ణయంగా సిపిఎం పార్టీ భావిస్తుందన్నారు. ఇకనైనా పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కృపా సాగర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, కొండల్ సరోజ, సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి తెనాలి డబుల్ హార్స్ మిల్లెట్ మార్వెల్స్

**-తృణధాన్యాల ఉత్పత్తుల విభాగంలోకి తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ -దశలవారీగా విదేశాలకు మిల్లెట్ మార్వెల్స్ -గ్రూప్ సీఎండీ మునగాల మోహన్ శ్యామ్ ప్రసాద్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పప్పులు, ధాన్యాల విక్రయంలో ఉన్న తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ తాజాగా తృణ ధాన్యాల ఉత్పత్తుల విభాగం లోకి మిల్లెట్ మార్వెల్స్ పేరు తో ప్రవేశించింది.

ఈ బ్రాండ్ కింద ధాన్యాలు, నూడుల్స్, కుకీస్, రెడీ టు కుక్ విభాగంలో 18 రకాల ఉత్పత్తులను ఆఫర్ చేయనుంది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జేఎండీ, మిల్లెట్ మార్వెల్స్ చైర్మన్ డాక్టర్ సంగీత రెడ్డి చేతుల మీదుగా వీటిని మార్కెట్లోకి విడుదల చేసింది. హెల్త్ మిక్సెస్, డయాబెటిక్ ఫ్రెండ్లీ మిక్సెస్, సెమోలినా, పాస్తా, నట్స్ ఫ్రీజ్ డ్రైడ్ ఫ్రూట్స్, వెజిటబుల్స్ వంటివి దశలవారీగా మార్కెట్లోకి తేనున్నట్టు తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సీఎండీ మునగాల మోహన్ శ్యామ్ ప్రసాద్ ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

ఆర్గానిక్ ఉత్పత్తులు సైతం రానున్న రోజుల్లో విడుదల చేస్తాం..

విదేశాలకు మిల్లెట్ మార్వెల్స్..తొలుత తెలుగు రాష్ట్రాల్లో మిల్లెట్ మార్వెల్స్ ఉత్పత్తులను ప్రవేశపెడతామని మోహన్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు. 'యూఎస్ఏ, కెనడా, న్యూజీలాండ్, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలకు ఈ ఉత్పత్తులను ఎగుమతి చేస్తాం. రాబోయే 3 సంవత్సరాలలో గ్రూప్ ఆదాయంలో 5 శాతం మిల్లెట్ మార్వెల్స్ ద్వారా సమకూరుతుందని భావిస్తున్నాం. 2024%-%25లో సంస్థ సేల్స్ టర్నోవర్ రూ.535 కోట్లు దాటింది. మూడేళ్లలో నాలుగు అంకెల స్థాయికి టర్నోవర్‌ను చేర్చాలన్నది లక్ష్యం. 2005లో కంపెనీ ప్రస్థానం మొదలైంది. బ్రాండెడ్ కమాడిటీస్ రంగంలో మార్కెట్ లీడర్‌గా నిలిచాం. 12 దేశాల్లో అడుగుపెట్టాం. భారత్‌లో 15 రాష్ట్రా లోని కస్టమర్లకు చేరువయ్యాం. పప్పులు, ధాన్యాలు, రెడీ




టు ఈట్, రెడీ టు కుక్ స్నాక్స్, డ్రై ఫ్రూట్స్, చాకొలేట్స్ విక్రయిస్తున్నాం' అని వివరించారు. తెనాలి డబల్ హార్స్ ఉత్పత్తులు జనరల్ ట్రేడ్, మోడరన్ ట్రేడ్, ఈ-కామర్స్, క్విక్ కామర్స్ ద్వారా వినియోగదారులకు అందజేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా త్వరలో బ్రాండెడ్ అవుట్ లెట్ ల ద్వారా కస్టమర్ లకు మరింత అందుబాటులోకి రానున్నామని వివరించారు.

## ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మవద్దు

**సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునే లబ్దిదారులు ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మ వద్దని సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మార్వో కార్యాల యానికి వచ్చే లబ్దిదారులు దళారులను నమ్మకుండా నేరుగా అధికారులను సంప్రదించి కలవాలని...ఇన్కమ్, క్యాస్ట్ దరఖాస్తు చేసుకున్న వారు సరైన ధ్రువపత్రాలు ఉంటే ఎలాంటి ఆటంకం లేకుండా తాము సర్టిఫికెట్లను త్వరితగతిన జారీ చేస్తామన్నారు.కార్యాలయం బయట కొందరు దళారులు తిష్ట వేసి ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే ప్రజలను మభ్యపెట్టి తాము ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లను త్వరగా చేపిస్తామని చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని... అలాంటి వారిని నమ్మి నగదు ఇచ్చి ప్రజలు మోసపోవద్దని ఎమ్మార్వో పాండు నాయక్ వెల్లడించారు. అని అర్హతలు ఉన్న ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి మా సిబ్బంది ఎవరైనా లంచం అడిగితే తన దృష్టికి తీసుకురావాలని తానులేని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్చొచ్చు అని ఆయన స్పష్టం చేశారు. బ్రోకర్లు, దళారులను అరికట్టేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు.. ఎవరైనా ఎమ్మార్వో కార్యాలయంలో దళారులు తిష్ట చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మార్వో పాండు నాయక్ హెచ్చరించారు.

## ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో వైట్‌థాన్ 2025

**- కంటి క్యాన్సర్‌పై అవగాహనకు పరుగు**

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ మే 18న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో వైట్‌థాన్ 2025 రన్‌ను నిర్వహించనున్నది. కంటి క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించేందుకు, పేద పిల్లల చికిత్సకు నిధుల సేకరణ కోసం ఈ రన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అధికారిక మస్కట్‌గా 'పియర్లీ'ను ప్రకటించారు.వివిధ స్థాయిల రన్స్ (21కేఎం హాఫ్ మ్యారథాన్, 10కేఎం, 5కేఎం, ఫన్ రన్స్) ద్వారా ఈ కార్యక్రమం కంటి ఆరోగ్యంపై దృష్టిని పెంచేలా ఉండనుంది. గతం లోని రన్స్ ద్వారా మూడు వేలకు పైగా పేద పిల్లలకు ఉచిత చికిత్స అందించగా, 90 శాతం వరకు ప్రాణాలు రక్షించగలిగారు.



ఊరేగింపు : శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవాలో భాగంగా 4వ రోజు సీతారాములు గరుడ వాహన రథ సేవ ఊరేగింపు శ్రీ రామ భక్త సమాజం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో లో భాగ్యనగర్ జిల్లా యువమోర్చా వై. ప్రమోద్ కుమార్, శ్రీకాంత్ యాదవ్,పెద్ది యాదవ్,నవీన్ యాదవ్,రాహుల్ కిషోర్ యాదవ్,,సునీల్ యాదవ్,మనీష్ యాదవ్ పాల్గొన్నరు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# 11న ఆర్ కృష్ణయ్యకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్సి అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 50 ఏండ్లుగా ఆర్ కృష్ణయ్య బీసీ, ఎస్సీ ,ఎస్టీ వర్గాల పిల్లల సంక్షేమం కొరకు ఉద్యమాలు చేస్తూ విజయాలు సాధిస్తున్నదుకు గాను ఈ సంవత్సరం మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు 20 25 తో పాటు లక్ష రూపాయలు నగదును ప్రధానం చేస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని విద్యానగర్లోని బీసీ భవన్ లో సాయంత్రం 5 గంటలకు ఈ అవార్డు ప్రధానం చేస్తామని తెలిపారు. ఆయన రాజ్యసభ సభ్యులుగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎనలేని సేవలు గత 50 ఏండ్లుగా పాటుపడుతున్నారని, 12 వేలకు పైగా ఉద్యమాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారని వివరించారు. బిసి విద్యార్థుల కోసం 2000 జీవోలు తెచ్చారని , ఈరోజు బీసీలు చదువుతున్నారంటే ఆయన పోరాడి 15 వందల గురుకుల పాఠశాలలు పెట్టించారని అందులో 8 లక్షల మంది ఉచితంగా చదువుతున్నారని చేపారు. బిసి, ఎస్సీ, ఎస్టీలు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రాలలో కూడా ఈ ఉచిత స్కీములు లేవని వెల్లడించారు. అందులో చదివిన వారు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు శాస్త్రవేత్తలు అయ్యారని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగ సంఘాలు, యువజన, సంఘాలు,మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆర్ కృష్ణయ్యను శాలువా ,మెమొంటో, పూలమాలతో ఘనంగా సన్మానిస్తారని తెలిపారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపీ 46వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకునిరాష్ట్ర బిజేపీ అధికార ప్రతినిధి బండారు విజయ లక్ష్మి రాంనగర్ 230 నెంబర్ పోలింగ్ బూత్ సమీపంలో పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమమం లో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్ - మిడ్ టర్మ్ సెషన్ నేషనల్ సెమినార్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్ (ఐబిసి), న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయం మరియు వారి తెలంగాణ రాష్ట్ర శాఖ, రాష్ట్ర రోడ్లు %డ% భవనాల శాఖ సహకారంతో ఈ నెల 11, 12 తేదీలలో హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ ఎ సి), సైబరాబాద్ ప్రాంగణంలో "ఇన్నోవేషన్స్ ఇన్ బిల్డింగ్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్" అనే అంశంపై మిడ్ టర్మ్ సెషన్ మరియు నేషనల్ సెమినార్‌ను నిర్వహించబోతున్నారు.1992లో స్థాపితమైన ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్, దేశంలో నిర్మాణ రంగానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి, నిర్మాణ నాణ్యతను మెరుగుపరచడానికి, తక్కువ వ్యయంతో సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన నిర్మాణ సాంకేతికతలను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ మిడ్ టర్మ్ సెషన్ ప్రారంభ సమావేశం ఏప్రిల్ 11, 2025 సాయంత్రం 4:30 గంటలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ , హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వికాస్ రాజ్, ఐ.ఏ.ఎస్., స్పెషల్ చీఫ్ సెక్రటరీ (రహదారులు %డ% భవనాలు శాఖ, తెలంగాణ రాష్ట్రం) హాజరవుతారు. అతిథులుగా శ్రీ హరిచందన దాసరి, స్పెషల్ సెక్రటరీ (రహదారులు %డ% భవనాలు), చిన్మయ్ దేవ్, జెరా చైతన్యరెడ్డి, ఇ. సూర్యప్రకాశ్, మెండు సత్యనారాయణ తదితరులు పాల్గొంటారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఏప్రిల్ 12, 2025 న నిర్మాణ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై ఐదు టెక్నికల్ సెషన్లు నిర్వహించబడతాయి. ఈ సెషన్లలో దేశవ్యాప్తంగా నుండి వచ్చిన ఐబిసి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రభుత్వ విభాగాల అధికారులు, ఇంజనీర్లు, నిపుణులు మరియు డెలిగేట్లు పాల్గొంటారు.ఈ రెండు రోజుల కార్యక్రమం ద్వారా నిర్మాణ రంగానికి సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వం మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నిర్మాణ విధానాలపై చర్చ జరుగుతుంది.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధి విరాట్ నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ స్థానిక కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ గురువారం సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పాఠశాలలో మంచినీటి వసతి లేదని అట్టి సమస్యను పరిష్కరించాలని పాఠశాల సిబ్బంది ఆమె దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే నీటి సమస్యను తీర్చాలని ఆదేశించారు. ఇకముందు పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అట్టి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవసరమయ్యే నిధులను రాబట్టి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కలయిక








మియాపూర్,మేజర్ న్యూస్ : ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు పిలుపునిచ్చారు. గురువారం మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల ఏప్రిల్ 27 న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లు రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్,తిరుమల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతిలో ఘనంగా 15వ వార్షికోత్సవ ఉత్సవాలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలను ఉత్సవలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ స్థానిక జగన్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజీవ్ గృహాల ప్రాంతంలో సంస్కృతి పాఠశాల ఉన్నత విలువలతో విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం గొప్ప విషయం అని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వినోద్ జాదవ్, వెంకటేష్, దయాకర్, శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు గౌడ్, కరస్పాండెంట్లు ప్రవీణ్, నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ డివి జన్ శంకర్ నగర్ కాలనీ మెగాసిటీ స్కూల్ పక్కన గొడ్డేటి రాజు, సంతోష నివాసం ఉంటున్నారు. ఈనెల 8వ తేదీన ఉదయం భార్యాభర్తల మధ్య గొడవ అవడంతో సంతోషం ఇండ్ల నుండి వెళ్లిపోతానని చెప్పి వెళ్తుండగా భర్త అడ్డుకున్నాడు. అయినా వినకుండా తెల్లగా, కోపం తగ్గిన తర్వాత తిరిగి వస్తుందని అనుకున్నా రాజు, రెండు రోజులైనా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. దీంతో భర్త రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## భక్తులందరూ పోలీసులకు సహకరించాలి

### మహంకాళి డివిజన్ ఎసిపి ఎస్. సైదయ్య





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; శనివారం జరగనున్న హనుమాన్ జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని గురువారం హైదరాబాద్ నగరంలోని మహంకాళి పోలీస్ స్టేషన్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మహంకాళి డివిజన్ ఎసిపి ఎస్. సైదయ్య మరియు మహంకాళి పిఎస్ ఎస్హెచ్ఓ కె. పరశురామ్ అధ్యక్షత వహించారు మరియు హనుమాన్ జయంతి ర్యాలీలు/ఊరేగింపులు, స్వాగత వేదికలు, ప్రసాదం పంపిణీ కేంద్రాలు మరియు శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఏసిపి గారు మాట్లాడుతూ అందరూ కూడా వెల్కమ్ స్టేజీలు మరియు ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ స్టేజెస్ను ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు అలాగే ప్రజలందరూ కూడా మంచి భక్తి భావాలతో ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పోలీసు వారికి సహకరించాలని కోరినారు. ఎస్హెచ్ఓ పరశురాం మాట్లాడుతూ సమావేశంలో, హనుమాన్ జయంతి వేడుకలను శాంతియుతంగా మరియు సజావుగా నిర్వహించడానికి అన్ని వాటాదారులకు పూర్తి సహకారాన్ని అందించాలని సూచించారు. మత సామరస్యాన్ని కాపాడుకోవడం, నిబంధనలను పాటించడం మరియు విజయవంతమైన మరియు దుర్సంఘటనలు లేని పండుగ కోసం పోలీసులతో సన్నిహిత సమన్వయాన్ని నిర్ధారించడంపై ప్రాధాన్యత ఇవ్వబడింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన విద్యకల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణాలో పేదల ఇండ్లలో సంతోషన్ని నింపే విదంగా ముందుకు సాగుతు ధనవంతులుతినే సన్నబియాన్ని ప్రతి పేదవాడు కూడా తినాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జీతేందర్, నాయకులు సంపంగి యాదగిరి, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు షాలిని జీతేందర్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కామన్ మ్యాన్ పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలుస్తాం

▶▶ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

▶▶ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఆప్ క్యూఆర్ కోడ్ పోస్టర్ విడుదల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రకటించారు. ఇందుకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఆప్ క్యూఆర్ కోడ్ పోస్టర్ విడుదల చేసారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులు కాకపోయినా ఎవరైనా రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆప్ క్యూఆర్ కోడ్ ను ఉపయోగించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రైతులు, మహిళలు, యువతతో సహా సమాజంలోని ప్రతి వర్గానికి మంచి విద్య, ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా స్థానిక సంస్థలకు జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని ఆప్ జాతీయ నాయకత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇప్పటికే దేశంలోని చాల రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆప్ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అన్ని జిల్లాలలో ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు. 'కామన్ మ్యాన్' పార్టీ గా రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో ఆప్ మొదటిసారిగా అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారూ. ప్రజలకు ఆప్ ఏమిటో చూపించడానికి మరియు ప్రదర్శించడానికి ఒక అవకాశం అడుగుతామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఆప్ నేతలు జావీద్ షరీఫ్, నర్సింగ్ యమునా గౌడ్, డా. లక్ష్య నాయుడు, సుధారాణి, షాబాజ్, లియాఖత్ ఖాన్, లతా, మౌనిక, ధర్మేందర్ తివారి, స్వామి, సురేష్, జూలకంటి నాగరాజ్, విజయ్ ముల్లంగి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి దుర్గా భవాని నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ కాలనీ లో గురువారం స్థానిక కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, శానిటేషన్, జలమండలి, అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. కాలనీలో మిగిలిన వీధుల్లో కూడా సిసిరోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరారు. వారు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా దుర్గా భవాని నగర్ కాలనీలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. శానిటేషన్ మరియు కాలనీలో ఇంటర్నల్ రోడ్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా చేయాలని సూచించారు. కాలనీ ప్రధాన రహదారి లో మట్టి కుప్పలను చెత్తను తొలగించడం, ఎండిపోయిన చెట్ల కొమ్మలను తీసివేయడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను శానిటేషన్ వర్కర్స్ తో తొలగించి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ.ఈ గోపాల్ కృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ షబ్బీర్, ఇబ్రహీం, శ్రీనివాస్ జవాన్ నరసింహ, కాలనీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నిషికాంత్, ట్రెజరర్ నాగేశ్వరరావు, ఓం రెడ్డి, యశ్వంత్, మురళీధర్ రెడ్డి, రత్నం చారి, శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఉత్సాహభరితంగా థ్యాంక్స్ గివింగ్ వేడుక

**తమ అధ్యాపకులను సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేసిన 2021-25 బ్యాచ్ ఈఈసీఈ విద్యార్థులు**







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నాలుగేళ్ల పాటు విద్యాబుద్ధులను నేర్పించిన అధ్యాపకుల ను విద్యార్థులు సత్కరించి, కృతజ్ఞత తెలియజేసిన సందర్భం గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం లో గురువారం చోటుచేసుకుంది. ఈఈసీఈ విభాగం 2021-25 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులు తమ అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసే కార్యక్రమాన్ని 'థ్యాంక్స్ గివింగ్' పేరిట వేడుకగా నిర్వహించారు. విద్యార్థులు, మెంటర్ల మధ్య శాశ్వత బంధాన్ని జరుపుకోవడానికి ఇది అర్థవంతమైన వేడుకగా తోడ్పడడమే గాక, వారి మధ్య స్నేహం, ప్రశంసల స్ఫూర్తిని పెంపొందించాయి. ఈ వేడుకలో భాగంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకర్షణీయమైన ముఖాముఖి కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించి, అధ్యాపకుల ప్రశంసలు పొందారు.

ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల నాలుగేళ్ల ప్రయాణం, గీతంలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలను వినియోగించుకుని వారు ఎదిగిన తీరు, సాంకేతికత ప్రదర్శనల ద్వారా వారి ప్రతిభను చాటిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. పట్టభద్ర విద్య పూర్తిచేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులు భవిష్యత్తు బంగారుమయం కావాలని, వారు ఉజ్వలంగా రాణించాలని ఆమె అభిలషించారు.

నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ అని, మార్పు కు అనుగుణంగా అత్యాధునిక సాంకేతికతపై ఎల్లవేళలా పట్టుసాధించాలని పలువురు అధ్యాపకులు సూచించారు. వారి మధురమైన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారి మాటలలో జ్ఞానం, ప్రోత్సహం, నిజమైన ఆప్యాయత ప్రతిధ్వనించాయి. కృతజ్ఞతా పూర్వకంగా చిరకాలం జ్ఞాపకం ఉండేలా కుండీల లో నాటిన మొక్కలను అధ్యాపకులకు విద్యార్థులు బహుకరించి, వృద్ధి, స్థిరత్వం, శాశ్వత గురువు-బోధకుడి సంబంధాన్ని చాటుకున్నారు. అర్థవంతమైన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సమష్టి కృషితో దానిని విజయవంతం చేసిన విద్యార్థులను అధ్యాపకులు ప్రశంసించారు. ఇవన్నీ కలగలసి, బహుకాలం గుర్తుండిపోయే సముచిత వీడ్కోలుగా నిలిచిపోయాయి.

# గాయత్రీనగర్‌లో సమస్యలపై వినతిపత్రం

**సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్**



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్, గాయత్రీనగర్‌లో పలు సమస్యలను పరిష్కరించాలని గురువారం గాయత్రీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, కమిటీ సభ్యులు కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ఇండోర్ షటిల్ కోర్ట్ స్టేడియంలో వర్షాకాలం షటిల్ కోర్టు పైకప్పు నుండి వర్షపు నీరు కురుస్తున్నాయని, ఫ్లోర్ మాట్ నూతనంగా వేయాలని కోరారు. గాయత్రీనగర్ 60 ఫీట్ రోడ్‌లో డివైడర్‌పై గ్రిల్ నిర్మించాలని, అలాగే పలు అంశాలపై కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెల్లి ఇండోర్ సెటిల్ కోర్టు అభివృద్ధికి రోడ్డు డివైడర్‌పైన గ్రిల్స్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని, అలాగే సున్నం చెరువు పార్కులో మిగిలి ఉన్న పనులను సంబంధిత అధికారులతో మాట్లాడి ఒక్కొక్కటిగా సమస్యలను పరిషసస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

## ఘనంగా...వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ లో అత్యంత ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం నయనానందకరంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాంబి రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, శ్రీని వాస్ ఆహ్వానం మేరకు వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంప తులు, బీజేపీ నాయకులతో తరలి వెళ్లి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్య క్షుడు శివగౌడ్, శ్రీనివాస్ యాదవ్, రమణ, వెంకట రమణ,ఝాన్సీ, రేఖ, రాజేశ్వరి పాల్గొన్నారు.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వరంగల్లో 27వ తారీఖున జరిగే రజితోత్సవ బహిరంగ సభను పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులను మరియు ముఖ్య నాయకులను. సమావేశంలో కోరారు వేలాది మందిగా నియోజకవర్గ నుండి వరంగల్ సభ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, కొండా శ్రీధర్ రెడ్డి, వై శ్రీనివాస్, వల్లన శ్యామ్ యాదవ్ వల్లాల శ్యామ్ యాదవ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, ముచ్చ కుర్తి ప్రభాకర్, సురేందర్, పోతుల శ్రీకాంత్, ఆకుల అరుణ్, సాయికుమార్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

● రక్త దానం చేద్దాం - ప్రాణదాతలుగా నిల్బుద్దాం ● ఆరవ సారి రక్త దానం చేసిన ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమ వంతుగా చేతనైనంతలో ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ఆభావం వ్యక్తం చేశారు. సామాజిక కార్యకర్తగా, ఆధ్యాత్మిక వేత్తగా తాను అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని, తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాఇక కార్యకర్త చేపూరి శంకర్ అభినంనీయులని ఆయన పేర్కొన్నారు. మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో గురువారం బిఎస్‌రెడ్డినగర్ ఎస్ఎఫ్‌సి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరంలో పాల్గొన్న ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ రక్త దానం చేశాడు. తాను ఆరవ సారి రక్తదానం చేస్తున్నానని. సమాజ హితం కోసం మళ్లీ, మళ్లీ రక్త దానం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రక్తదానం చేసిన సతీష్‌కుమార్‌గౌడ్‌ను అభినందించిన డిసిపి ప్రశంసా పత్రం అందజేశారు.

## మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన

● స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసిన యువత ● శిబిరాన్ని ప్రారంభించిన అడిషనల్ డి.సి.పి హైదరాబాద్ సిసిఎస్ గాదరి మనోహర్

● సామాజిక కార్యకర్త శంకర్‌ను అభినందిస్తు సత్కరించిన డిసిపి గాదరి మనోహర్ ● రక్తదాతలకు ప్రశంసా పత్రలు అందజేసిన డిసిపి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో తలసేమియా రోగుల కోసం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఎఫ్.సి కాలనీలో సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ లో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరాన్ని అడిషనల డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (హైదరాబాద్ సిసిఎస్ ) గాదరి మనోహర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, కిడ్నీ డయాలసిస్ బాధితులు, తలసేమియా వ్యాధిగ్రస్తులు, ప్రమాదాలకు గురైన వారు, జైపాస్ సర్జరీ రోగులు, కాన్సర్ పేషెంట్స్ సకాలంలో రక్తం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. రక్త దానం చేసినయుకులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మెగా రక్త దాన శిబిరం నిర్వహించిన చేపూరి శంకర్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం చేపూరి శంకర్ మాట్లాడుతూ సకాలంలో రక్తం అందకపోవడం వల్లవేలాది మంది తలసేమియా బాధితులు చనిపోతున్నారని, వారికి రక్తం అందించడం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశామని 38 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడంలో యువత ఎల్లపుడు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, వనస్థలిపురం డివిన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిపాక సంజయ్‌కుమార్, సిద్దార్ధకుమార్, కాలనీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణ, సుధాకర్ శర్మ, కట్ట బాలరాజు, వై.యాదయ్య, కొంగరి నర్సింహ్మా, చేపూరి సునీత, యోగిత, కిరణ్, సందీప్, మేరీ విజయ్, రెడ్ క్రాస్ నుండి డాక్టర్ జనార్దన్‌రెడ్డి, మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన ధరలు తగ్గించాలి

- కేంద్రం నియంతపోకడలను తగ్గించాలి - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని, ప్రధాని నియంత పోకడలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు హయత్ నగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దక్షిణ, ఉత్తర రాష్ట్రాల మధ్య వివక్ష చూపిస్తూ రెండు ప్రాంతాల మధ్య విద్వేషాలు పెంచే చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ, ఎలక్షన్ కమిషన్ తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్షాలను లొంగదీసుకోవడానికి ఉపయోగించుకుంటుందని మండిపడ్డారు. దేశంలోని సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురాకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ల తెచ్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజావ్యతిరేఖ నిర్ణయాలను తీసుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్‌రెడ్డి, ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి రమావత్ సక్రు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సుజాత, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మాధవరెడ్డి, ఆదిలక్ష్మి, శివజ్యోతి, యమునా, సౌజన్య, సుశీల, నాగరాజు, శ్రీకాంత్, సరేందర్, సరిత, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో భాగంగా హైదర్ నగర్ నుంచి ఆల్వాల్ వరకు ఉన్న 1200 ఎంఎం డయా ఎంఎస్ గ్రావిటీ మెయిన్ పైపులైనుకు షాపూర్ నగర్ వద్ద మరమ్మతు పనులు చేపడు తున్నారు.కావున , 12 ఏప్రిల్ 1శనివారం ఉద యం 6 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఈ పనులు జరుగుతాయి. కావున ఈ 15 గంటల పాటు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-12 పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. అంతరాయం ఏర్పడు ప్రాంతాలు: 1. ఓ అండ్ ఎం డివిజన్-12 (షాపూర్ నగర్): షాపూర్నగర్, సంజయ్ గాంధీ నగర్, కలావతి నగర్, హెచ్ఎంటి సొసైటీ, హెచ్ఏఎల్ కాలనీ, టిఎస్ఐఐసి కాలనీ, రోడమేస్త్రి నగర్, శ్రీనివాస్ నగర్, ఇందిరానగర్, గాజులరామారం, శ్రీ సాయి హిల్స్, దేవేందర్ నగర్, కైలాస్ హిల్స్, బాలాజీ లేఅవుట్, కైసర్ నగర్, గాజులరామారం గ్రామం ప్రాంతాలు.

# యువతి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః కాలేజీకి పరీక్ష రాసేందుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన యువతి అదఋశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ సాయినగర్ కాలనీకి చెందిన కాట్రోవత్ లాలు కూతురు మమత దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ కాలేజీలో బీకాం సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈనెల 9వ తేదీన ఉదయం కాలేజీలో ఎగ్జామ్ ఉందని చెప్పి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె ఫోన్‌కు కాల్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తోంది. దీంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఆటోనగర్ చలివేంద్రం ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఆటోనగర్ ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ మరియు టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన అసోసియేషన్ సభ్యులలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కొండా కఋష్ణ, జగన్, రవికుమార్, సత్యనారాయణ, బాలకఋష్ణ, బాబా, బీజేపీ నాయకులు వెంకటరమణ, శ్రీధర్ గౌడ్, గుండె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు పాటించాలి

▸▸ ప్రజలకు మెరుగైన సేవలందించినప్పుడే వృత్తికి న్యాయం జరుగుతుంది ▸▸ బాధ్యతాయుతంగా సేవలందించండి- సంస్థ అభివృద్ధిలో భాగస్వాముల కండి

▸▸ టి జీ ఎస్ పి డీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముసారఫ్ ఫరూక్ ఐఏఎస్




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :విద్యుత్ సంస్థలో విధి నిర్వహణ కత్తి మీద సాము లాంటిదని ,ప్రజాక్షేత్రంలో నిత్యం ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినప్పుడే వృత్తికి న్యాయం చేసిన వారవుతారని టీజీ ఎస్ పిడీసీఎల్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ముసారఫ్ ఫరూక్ ఐఏఎస్ అన్నారు. గురువారం సరూర్నగర్, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులుబి సిబ్బంది తో నిర్వహించిన పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులతో వచ్చే గాలులు ,వర్షాలతో ప్రధానంగా కరెంటు సమస్య సంభవిస్తుందని, ఆ సమయంలో ఉద్యోగులు మెరుగైన సేవలు అందించే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంస్థలో పనిచేసే ఉద్యోగస్తుల సమస్యలు అన్ని పరిష్కరింపబడ్డాయని, మిగిలిన ప్రధాన సమస్య ఒకటి ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రానున్న రెండు నెలలు ఉద్యోగస్తులు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఎప్పుడైతే విద్యుత్ వినియోగం పెరుగుతుందో అప్పుడు మన బాధ్యతలు పెరుగుతాయన్నారు. ప్రతి ఉద్యోగికి విద్యుత్ రంగంలో ఉద్యోగ బాధ్యత లో భిన్నాభిప్రాయాలు ఎదురవుతాయని, కూలంకషంగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందిస్తూ వారి ప్రశ్నలకు సమాధానాలు కూలంకషంగా వివరించడంతో వారు ఆనంద వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు మాధవరెడ్డి, వెంకన్న, రామ కృష్ణ, నరేష్ కుమార్, గోపాలకృష్ణ ,రాజేందర్ ,రత్నాకర్, శ్యామసుందర్ రెడ్డి, ఏడీలు, ఏఈలు మరియు దాదాపు 900 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం..- డాక్టర్ ఎం. జయశ్రీ, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్

హైదరాబాద్,మేజర్ న్యూస్ : చారిత్రాత్మక నేపథ్యం పార్కిన్సన్ వ్యాధిని మొదటిసారిగా 1817లో జేమ్స్ పార్కిన్సన్ తన "ఎస్సే ఆన్ ది షేకింగ్ పాల్సీ"లిలో వివరించారు. అయితే, ఈ వ్యాధిని "కంపవాతము"గా ఆయుర్వేదంలో 4500 సంవత్సరాల క్రితమే వివరించారని ఆధారాలు ఉన్నాయి. ఇందులో "కంప" అంటే కంపించటం, "వాత" అంటే కదలికల లోపం అని అర్థం. 1912లో జర్మన్ పాథాలజిస్ట్ ఫ్రెడరిక్ లూవీ నరాల మధ్యలో సెల్‌లో అసాధారణమైన మార్పులను గుర్తించారు. 1919లో ట్రెటియాకాఫ్ మిడ్‌బ్రెయిన్‌లో సబ్స్టాన్షియా నైగ్రా పార్స్ కంపాక్టా అనే భాగంలో నర కణాల నష్టం ప్రధాన కారణంగా పేర్కొన్నారు. 1950లలో డోపమైన్ హార్మోన్ తగ్గడం పార్కిన్సన్స్ రోగానికి మూలకారణమని తేలింది. వ్యాప్తి ప్రబలత ప్రపంచవ్యాప్తంగా 100,000 మందికి 129 కేసులు వస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. 2021 నాటికి ప్రపంచవ్యాప్తంగా అంచనా ప్రకారం 1.18 కోట్లు పార్కిన్సన్ బాధితులు ఉన్నారు. 2025 నాటికి ఇది 2.52 కోట్లను దాటవచ్చని అంచనా. ప్రమాద కారకాలు వయస్సు %-% వయస్సు పెరిగే కొద్దీ రోగ ప్రబలత పెరుగుతుంది. లింగం %-% పురుషులు స్త్రీల కంటే 1.4:1 నిష్పత్తిలో ఎక్కువగా బాధపడతారు.

జెనెటిక్స్ %-% కుటుంబంలో ఈ వ్యాధి ఉన్నవారికి 2-3 రెట్లు అధిక ప్రమాదం.పర్యావరణ కారణాలు: రసాయనాలు కలిగిన ఆహారాలు తీసుకోవడం, వాయు కాలుష్యం (నైట్రోజన్ డైఆక్సైడ్, సూక్ష్మ కణాలు), ఎక్కువగా పాల పదార్థాల వినియోగం, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో నివాసం, ట్రైక్లోరోఎథిలీన్ లాంటి రసాయనాల ప్రభావం, బావుల నీటి వినియోగం అధిక ఐరన్ , మాంగనీస్ తీసుకోవడం, విటమిన్ డి లోపం. అనుబంధ వైద్య సమస్యలు: అధిక బరువు, మెటబాలిక్ సిండ్రోమ్, టైప్ 2 డయాబెటిస్, తలపై గాయాలు, మెలనోమా, ప్రోస్టేట్ క్యాన్సర్, డిప్రెషన్ %-% ఈ వ్యాధి అనంతరం పార్కిన్సన్స్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.



క్లినికల్ లక్షణాలు పార్కిన్సన్ వ్యాధిలో మూడు ప్రధాన లక్షణాలు ఉన్నాయి: కంపనం, బ్రాడీకైనేషియా %-% నెమ్మదిగా కదలడం, కఠినత

కంపనం: విశ్రాంతి సమయంలో స్పష్టంగా కనిపిస్తుంది,వృద్ధులకు కుడి చేతిలో మొదలవు తుంది "పిల్ రోలింగ్" కంపెనుగా బొటనవేలు మధ్య చిన్న వస్తువు తిప్పుతున్నట్టు కనిపిస్తుంది. 4-5 హెర్ట్జ్ ఫ్రీక్వెన్సీతో ఉంటుంది. ఎక్కువగా చేతులు, కాళ్లు, పెదాలు,నోరు,నాలుకలో ఉంటుంది (తల మాత్రం అరుదుగా), ఉద్వేగం, ఉత్కంఠ, ఒత్తిడితో తీవ్రత పెరుగుతుంది.

నాన్‌మోటార్ లక్షణాలు మతిమరుపు, డిమెన్షియా, మానసిక భ్రాంతులు (హాల్యూసినేషన్, డిల్యూషన్), మూడ్ డిసార్డర్లు (డిప్రెషన్), నిద్ర సరిగా లేకపోవడం, అలసట, ఆటోనామిక్ డిస్ఫంక్షన్ (బీపీ, మూత్రం సమస్యలు మొదలైనవి), వాసన గుర్తింపు లోపం, జీర్ణ సమస్యలు, నొప్పి, చర్మ సంబంధిత లక్షణాలు

మందుల చికిత్స ఎప్పుడు ప్రారంభించాలి? పార్కిన్సన్ వ్యాధి ఉన్న రోగులలో లక్షణాలు జీవన నాణ్యతను ప్రభావితం చేసినప్పుడు లేదా కార్యకలాపాలను అడ్డుకుంటున్నప్పుడు లక్షణాల ఆధారంగా వైద్య చికిత్స ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వ్యక్తులలో వేర్వేరు రీతుల్లో తీసుకోవబడుతుంది, కానీ కొన్ని ముఖ్యమైన అంశాలపై ఆధారపడి ఉంటుంది.

# కవి సమ్మేళనం...




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో త్యాగరాయ గాన సభ లో కవి సమ్మేళ్ళనం జరిగింది. విశ్వావసు ఉగాది, రంజాన్ పండుగ ఒకేసారి రావడం వల్ల సంస్థ తరపున అలాయ్ బలాయ్ కవి మిత్రుల కలయిక ప్రపంచ శాంతి అంశంపై ఒక కవి సమ్మేళనం నిర్వహించబడింది ఇందులో 40 మంది కవులు, కవయిత్రులు పాల్గొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ ఈ సభలో ప్రముఖ కవి రచయిత విమర్శకులు తెలంగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాలేశ్వరం శంకరం , కళా రత్న బిక్కి కృష్ణ , నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు , ఆలపాటి ప్రముఖ కథా రచయిత దర్శకులు నిర్మాత చిత్తరంజన్ , ప్రముఖ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ , ప్రముఖ గజల్ కవి, గీటురాయి వారపత్రిక సీఈఓ అబ్దుల్ వాహెద్ , గిడుగు కాంతి కృష్ణ, , ప్రముఖ నిర్వాహకురాలు రాధా కుసుమ పాల్గొన్నారు.

సభాధ్యక్షులు అయిన మొహమ్మద్ అబ్దుల్ రషీద్ రచయిత అనువాదకుడు కవి మాట్లాడుతూ సంస్థ ఉద్దేశాన్ని తెలియజేశారు ఈ సంస్థ ఏర్పడడానికి కారణం మనం మన కవితలలో బీద వారి గురించి, ఆకలికి అలమటించే వారి గురించి, కూలి వారి గురించి,సామాన్యుని గురించి, కోటీశ్వరుల గురించి, లక్ష అధికారుల గురించి మనం చెబుతూ ఉంటాం వింటూ ఉంటాం. బాగుంది అని ప్రశ్నిస్తాం కానీ మనం పఠించి నటువంటి, రాసినటువంటి ఆ కవిత బీదవాడికి వినిపిస్తుందా? ఆకలిగొన్న వాడికి వినిపిస్తుందా? కూలివాడికి వినిపిస్తుందా? లక్షాధికారికి వినిపిస్తుందా? కోటీశ్వరునికి వినిపిస్తుందా? వినిపించడం లేదు. వారికి వినిపించడానికి ఈ సంస్థ ఏర్పడింది. స్లంబస్తీలోకి వెళ్లి బీదవారిలో ఉన్నటువంటి చెడు రుగ్మతల గురించి కవితలు చెబుతూ వారిని మేలుకొలపాలి. కూడలి స్థలాలలో చెడు గురించి చెబుతూ మంచిని ఆచరించమని చెబుతూ ఉండాలి. అలాగే చెడులను రూపుమాపడానికి మంచిని పెంపొందించడానికి ర్యాలీలు నిర్వహిస్తూ, సామాజిక పరమైన రుగ్మతలను ఎత్తిచూపుతూ వాటి నివారణ కోసం కవులు వారి కవితలు ప్రజలలో మమేకం కావాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పడిందని అబ్దుల్ రషీద్ పరిచయం సంస్థ ఉద్దేశాన్ని పరిచయం చేశారు.నాల్లెశ్వరం శంకరం గారు మాట్లాడుతూ సర్వజన అనే పేరు చాలా బాగుందని సమాజంలో జరుగుతున్న అనేక విషయాలను ఉటంకిస్తూ, సమాజ సంస్కరణ కోసం పాటుపడాలని అన్నారు.

బంగారు నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు గారు మాట్లాడుత అబ్దుల్ రషీద్ గారితో తనకున్న అభిమానాన్న విశదీకరించారు. సహాయ కార్యదర్శి అమీను ర్ రషీద్ పాల్గొన్నారు

## రిథమ్ స్పెషాలిటీ క్లినిక్‌లు ఇప్పుడు ప్రారంభం!

### మానవ స్పర్శతో కూడిన సమగ్ర సంరక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : జంట నగరాల్లో కార్డియాలజీ, ఫ్యామిలీ మెడిసిన్ జెరియాట్రిక్ మెడిసిన్‌ల ప్రత్యేక మిశ్రమాన్ని ఒకే పైకప్పు కింద అందించే మొట్టమొదటి కేంద్రం రిథమ్ స్పెషాలిటీ క్లినిక్‌లను ప్రారంభించినట్లు ప్రకటించడానికి మేము గర్విస్తున్నామని నిపుణుల బృందం తెలిపింది.అంకితభావం అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ నిపుణుల బృందం నేతృత్వంలో, రిథమ్ తరతరాలుగా రోగి-కేంద్రీకృత, సమగ్ర సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉంది - నివారణ గుండె ఆరోగ్యం నుండి వ్యక్తిగతీకరించిన కుటుంబం మరియు వృద్ధుల సంరక్షణ వరకు.

నిపుణులు : డాక్టర్ కిరణ్ తేజ వరిగొండ - కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్అధునాతన గుండె సంరక్షణ, నివారణ గుండె జబ్బుల నిర్వహణలో నైపుణ్యం. డాక్టర్ ధర్షిత వరిగొండ - కన్సల్టెంట్ ఫ్యామిలీ ఫిజిషియన్ - జెరియాట్రిషియన్ క్షేమం,గౌరవంపై దృష్టి సారించి కుటుంబాలు, వృద్ధ రోగులకు కారుణ్య సంరక్షణ.డాక్టర్ మల్లేష్ -మేనేజింగ్ పార్టనర్ సమాజానికి నాణ్యమైన అందుబాటులో ఉండే సంరక్షణను నిర్ధారించే దార్శనిక నాయకత్వం.

## జ్యోతిబాపూలే జయంతి మహోత్సవ సభను జయప్రదం చేయండి : కాసర్ల నాగరాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని ఈ నెల 11 వ తేదిన ఘనంగా నిర్వహించ నున్నట్లు బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కాసర్ల నాగరాజు తెలిపారు. శు క్రవారం సాయంత్రం 6 గంటలకు బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీఆధ్వర్యంలో ఓల్డ్ సఫిల్ గూడ సమీపంలోని భరత్ నగర్ బీసీ భవన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న చౌరస్తాలో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి మహో త్సవ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల బంధువులందరూ, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాస్వామిక వాదులు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా కళాకారు లచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నాగరాజు కోరారు.

## తెలంగాణ పంజాబీ సభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న గ్రాండ్ బైశాఖి మేళా

### -గురదాస్ మాన్ ప్రత్యక్ష ప్రదర్శన హైలైట్




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :సికింద్రాబాద్ రాయల్ రెవ్ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో పంజాబీ సభ అధ్యక్షుడు రవీందర్ సింగ్ సర్నా వివరాలను వెల్లడించారు. హెచ్ఐసీసీ నోవోటెల్ వేదికగా జరగనున్న ఈ మేళాలో, పాటియాలా డాన్స్ బృందం భాంగ్రా, గిద్దా ప్రదర్శనలు, చండీగఢ్‌కి చెందిన శశి ధీమన్ హాస్య షోలు అలరిస్తాయని చెప్పారు.తెలంగాణ టూరిజం అధికారిక ఆతిథ్య భాగస్వామిగా ఉంటూ, ఈ పంజాబీ సంస్కృతిక వేడుకను మరింత బలపరుస్తుందని తెలిపారు.తెలంగాణ పంజాబీ సభ 1963లో స్థాపించబడి, 60 ఏళ్లుగా పంజాబీ సంస్కృతిని, సమాజ సేవా కార్యక్రమాలను సమన్వయం చేస్తోందని సలహాదారు సురేందర్ పాల్ సింగ్ సలుజా పేర్కొన్నారు. లోహ్రీ, బైశాఖి, దివాళీ మిలన్ వంటి ఉత్సవాలతో పాటు మహిళల సాధికారత కోసం "పుల్కరి" వంటి విభాగాలు కూడా పని చేస్తున్నాయని వివరించారు.

# పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

● ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి డా.సునంద రాణి ● పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పోలింగ్ విధుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని ఎన్నికల ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డా.సునంద రాణి అన్నారు. పోలింగ్ అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఓపిఓ లకు తొలి విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ వారికి ఎన్నికల నియమ నిబంధనలు, బ్యాలెట్ బాక్సుల సీల్ విధానం, బ్యాలెట్ పేపర్స్, అవసరమైన ఫారాలు పూరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. డెమో బ్యాలెట్ బాక్స్ ద్వారా వారితో ప్రత్యక్షంగా చేయించి హ్యాండ్స్ ఆన్ శిక్షణను ఇచ్చారు. శిక్షణలో పి.ఓ లు, ఏపిఓ లకు తలెత్తిన సందేహాలను మాస్టర్ ట్రైనర్స్ నివృాఎత్తి చేసారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు విజయలక్ష్మి(పి.ఓ యు.సి.డి), మమత (ఈఈ ఎలక్ట్రికల్స్), పిఓ లు, ఏపిఓ లు, మైక్రో అబ్జర్వర్, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హన్మంతరావు సహకారంతో రోడ్ నిర్మాణం: వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ గౌతం నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ లో పర్యటించారు. కాలనీలో రూ 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనం గా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాలనీ వాసుల వినతి మేరకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్పందించి సీసీ రోడ్ వేయిస్తు న్నారని, నాణ్యత ప్రమాణాలను పాటించి, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఫరీద్, జన్నయ్య, ముత్యం యాదగిరి, బాలరాజు యాదవ్, కన్నమళ్ళ నాగరాజు, కొమురయ్య, లక్ష్మణ్, సంజీవ్, చక్రవర్తి, దశ రథ, ప్రభాకర్, సాయి సౌండ్ శీను, సిరిగిరి రాజు, ఇస్తారి శంకర్, యాదగిరి, శ్రీకాంత్, విక్కీ, దశరథ్, విజయ్ తదితరులు పాల్గొ న్నారు.

# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకుందాం

## బాలానగర్ ఏసీపీ హనుమంత రావు

సనత్ నగర్,మేజర్ న్యూస్:హనుమాన్ జయంతి ఉత్సవాలను కుల, మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకుందామని బాలానగర్ ఏసీపీ హనుమంత రావు ప్రజలకు పిలువునిచ్చారు.రేపు జరగనున్న వీర హనుమాన్ విజయ యాత్ర నేపథ్యంలో శాంతి కమిటీలతో సనత్ నగర్ సీఐ శ్రీనివాసులు సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ పండుగ నేపథ్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి పోలీసు శాఖ శ్రమిస్తోందన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేస్తోందన్నారు.ఉత్సవాల నిర్వాహకులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.డీజేల వినియోగాన్ని అనుమతించమని స్పష్టం చేశారు.స్పీకర్ల శబ్దం కూడా పరిమితికి మించకూడదని సూచించారు.శోభాయాత్రలను నిర్వహించేవారు పోలీసులకు ముందస్తు సూచన ఇచ్చి అనుమతి పొందాలన్నారు. తద్వారా పటిష్టమైన భద్రతను కల్పించేందుకు,ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా జాగ్రత్తపడేందుకు సహకరించిన వారైతారని తెలిపారు.పండుగలను ప్రజలంతా కలిసిమెలిసి జరువుకున్నప్పుడే మత సామరస్యం వెల్లివిరుస్తుందని ప్రకటించారు. ఈ సమావేశంలో సనత్ నగర్ స్టేషన్ ఎస్ఐలు, కానిస్టేబుళ్ళు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## ఎమ్మెల్యే గాంధీ,ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్





మాదాపూర్,మేజర్ న్యూస్ : వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని ఎమ్మెల్యే గాంధీ,ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జై పాల్ అన్నారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీని యర్ నాయకులు కీ !!శే!! సురేష్ నాయక్ జ్ఞాపకార్థం సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నగేష్ నాయక్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్నిగురువారం ఎమ్మెల్యే గాంధీ,ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు.ముందుగా వారు కాలనీ వాసులకు చల్లని మజ్జిగను బాటసారులకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చలివే ంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలి వేంద్రా న్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయ కులు ,కార్యకర్తలు, మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజులలో తెలంగాణలో

# బీజేపీదే అధికారం

### మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్‌లోని పలు బస్తీల్లో ప్రధాన కూడలల్లో జెండాలు ఎగురవేసి పలు బస్తీల్లో పర్యటించారు. అంతకుముందు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారతీయ జనతా పార్టీ తెలంగాణలో కూడా అధికారంలోకి రావాలని సికింద్రాబాద్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జులుగా కుమారస్వామి, ఆకుల సంపత్, చోటా ప్రభు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కనకట్ల హరి, కె. నాగేశ్వర్ రెడ్డి, అంబాల రాజేశ్వర రావు, ఈ.వి. నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగపాని, కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఏ ఎలక్షన్లు జరిగినా భారతీయ జనతా పార్టీ అధికారం అని పేర్కొన్నారు. అన్ని రంగాలలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని మేకల సారంగపాణి అన్నారు. ఈ సారి తెలంగాణలో ప్రజలు తప్పకుండా బీజేపీ పట్టం కడతారని కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పలు బస్తీలో ప్రజల మద్దతు మాకే ఉందని రానున్న కార్పొరేషన్ ఎలక్షన్లలో బీజేపీకి ఓటేస్తామని ప్రజలు అంటున్నారని అంబాల రాజేవ్వర రావు నరేష్ కుమారస్వామిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు గుప్తా, ముఠా గణేష్ నీలి శ్రీనివాస్, ఇందిరానగర్ శ్యామ్, కరుణాకర్, వెంకటేష్, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలు జరుగకుండా గర్భిణీ స్త్రీల

# ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో మాతృ మరణాలు జరుగకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంప ప్రత్యేక శ్రద్ధ వహించి,గర్భిణీలకు తగిన సూచనలు,సలహాలు ,చికిత్సను అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,గర్భిణీ స్త్రీల సేవలు మెరుగుపరచాలని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ఏ.ఎన్.ఎం.లు,ఆశా వర్కర్లు ఫాలో ఆప్ చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని ఆయన కోరారు.హైరిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణీ లకు సకాలంలో కాన్పు సమయంలో ఇబ్బంది లేకుండా తల్లి,బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే కాన్పుకోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని,,గర్భవతుల మొబైల్ నెంబర్లు యు.పి.హెచ్.సి.,ఏ.ఎన్.ఎం.,ఆశా దగ్గర ఉంచుకుని గృహ సందర్శన,పోన్‌ద్వారా కూడ గర్భవతుల ఆరోగ్యస్థితిని ఏప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,అదనపు జిల్లా వైద్యాధికారిణి డా. జయమాలిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుచేత,గాంధీ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొ. డా. సత్యవతి,ఎస్.పి.హెచ్.ఓ.లు,మెడికల్ ఆఫీసర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర పేటిక తొలగించబడి కోల్పోయిన మాట తిరిగి సాధించవచ్చనే విశ్వాసాన్ని కలిపించే ప్రయత్నం

### బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ చేపట్టిన వినూత్న కార్యక్రమ ఫలంగా ఎందరికో మాట్లాడే అవకాశం




సోమాజిగూడ/మేజర్ న్యూస్:స్వర పేటిక కు వచ్చే క్యాన్సర్ తో భాధపడే కొద్ది మంది పేషెంట్లకు స్వర పేటికను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఏర్పడుతుంది. దాంతో స్వర పేటికను పూర్తిగా తొలగించడం వలన ఆయా రోగులు మాట్లాడే శక్తిని కోల్పోయిన దివ్యాంగులుగా జీవనాన్ని గడపాల్సి వస్తోంది. అయితే ఇటీవల కాలంలో అందుబాటులోనికి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చికిత్సా విధానాల కారణంగా ఇలా మాటను కోల్పోయి ఇబ్బందులు పాలవుతున్న వారికి ఊరట కలిగించి వారు సాధారణ జీవనాన్ని గడిపే అవకాశం ఏర్పడింది.ఈ సదవకాశాన్ని పేషెంట్లకు అందించి తద్వారా వారిని సాధారణ జన జీవన స్రవంతిలో భాగంగా చేయడం ద్వారా గౌరవప్రదమైన, స్వతంత్ర్యమైన జీవనాన్ని గడిపేందుకు దోహద పడేలా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లోని సర్జికల్ అంకాలజీ డిపార్ట్మెంట్ లో భాగమైన హెడ్ నెక్ సర్జరీ విభాగం అధిపతి డా. చంద్ర శేఖర రావు నేతృత్వంలో ప్రత్యేకమైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఏర్పాటు చేయడం జరిగింది.అంకాలజీ సర్జన్స్, ఫిజిషియన్స్, స్పీచ్ థెరపిస్టులు వంటి వారితో ఏర్పడిన ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో భాగంగా ఉంటూ స్వర పేటిక క్యాన్సర్ కారణంగా పూర్తిగా మాట కోల్పోయిన పేషెంట్లను గుర్తించి వారిలో ముందుకు వచ్చిన ఔత్సాహికులను గ్రూపులో సభ్యులుగా చేర్చడం జరిగింది. ఇలా గ్రూపులో భాగస్వాములైె పేషెంట్ల అవసరాల కనుగుణంగా వైద్యులు, స్పీచ్ థెరపిస్టులు కలసి చికిత్సను అందించడం ప్రారంభమైంది. పేషెంట్ యొక్క ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడే శక్తిని తిరిగి సాధించడానికి వీలుగా కొన్ని యంత్రాల సహాయం తీసుకోవాల్సిన అవసరం ఏర్పడిన సందర్భాలలో వాటిని అందించడం జరిగింది. సుదీర్ఘ కాలం సాగే ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి పేషెంట్లతో పాటూ వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సహాయ సహకారాలు, మద్దతు ఎంతో అవసరమని గుర్తించిన వైద్య బృందం వారిని కూడా ఈ స్వయం సహాయక బృందంలో భాగస్వాములుగా చేసింది. వీరందరితో కలసి ప్రారంభించిన ఈ ప్రయోగం రెండు సంవత్సరముల పాటూ నిర్వహించిన పలు శిక్షణా తరగతుల తర్వాత ఆయా పేషెంట్లు ఎంతో నిబద్ధతతో చేసిన క్రుషి ఫలితంగా మంచి ఫలితాలు రావడం మొదలై నెమ్మదిగా ఈ పెషెంట్లు మాట్లాడడం ప్రారంభించారు. అంతే గాకుండా ఇలా మాట్లాడడం మొదలు పెట్టిన వారు తమ తమ సాధారణ జీవనంలో చేయాల్సిన పనులన్నీ గతంలోలా చేయడం మొదలు పెట్టడం ఇంకా సంతోషించదగ్గ విషయం. సాధారణ జీవనంలో భాగంగా కుటుంభ సంబంధిత పనులనే కాకుండా ఉద్యోగ సంబంధిత అవసరాలను కూడా వీరు విజయవంతంగా చేయగలగడం ద్వారా పేషెంట్లే కాకుండా వారి వారి కుటుంబాలు కూడా ఎంతో ప్రయోజనం పొందుతున్నాయంటే అతిశయక్తి లేదేమో.ఇలా ప్రారంభించిన ఈ స్వయం సహాయక గ్రూపులో సభ్యులు పెరిగే కొద్దీ, ఇప్పటికే ఇందులో పాల్గొని సాధారణ జీవనం గడువుతున్న వారు వాలంటీర్లుగా మారి తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా కొత్త వారిలో ఆత్మ విశ్వాసాన్ని కలుగజేయడమే కాకుండా మంచి రోజులు ముందున్నాయనే నమ్మకం కలిగించడం ద్వారా అందరినీ సరి కొత్త జీవన శైలి వైపు పయనించేలా చూడడంలో కార్యక్రమం విజయం సాధించింది. ఇలా సాధించిన విజయాన్ని మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి మరియు అందరిలో విస్తృతమైన అవగాహన కలిపించడానికి వీలుగా ఈ స్వయం సహాయక బృందం సభ్యులు భారతీయ స్వాతంత్ర్య దినోత్సవ నాడు జాతీయ గీతాన్ని ఆలపించడం ద్వారా దేశ భక్తిని చాటటమే కాకుండా ఇటువంటి ఇబ్బందులతో భాద పడుతున్న వారికి సరైన పరిష్కారం ఉందని తెలిపారు. ఇలా ఈ కార్యక్రమం ఎన్నో మైలు రాళ్లను దాటుకొని ముందుకు సాగుతూనే ఉంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ స్వయం సహాయక బృందం ప్రతి మూడు నెలలకొక సారి కలుస్తూ ఉంది. ఈ కోవలోనే నేడు వీరందరూ బసవతారకం ఆవరణలో సమావేశమైనారు. కార్యక్రమంలో ముందుగా ఇండో అమెరికన్ నర్సింగ్ స్కూలు విద్యార్థులు క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం క్యాన్సర్ సర్వైవర్ శ్రీమతి సుత్రవే కీర్తి రాణి ద్వారా వీణాగానం అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన క్యాన్సర్ సర్వైవర్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని మిగతా అందరితో సమానంగా జీవించగలుగుతున్నామనే భావన కలుగుతోందని అంతే గాకుండా జీవితంలో అంతా అయిపోతుందున్న సమయంలో తమకు భవిష్యత్తుపై ఆశ కలిగించారని తమ లాంటి వారందరూ ఈ విశ్వాసంతోనే సాగి పోవాలని సూచించారు.ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లోని సర్జికల్ అంకాలజీ డిపార్ట్మెంట్ లో భాగమైన హెడ్ నెక్ సర్జరీ విభాగం అధిపతి డా. చంద్ర శేఖర రావు మాట్లాడుతూ ప్రయత్నం చేస్తే ఎలాంటి వైకల్యాన్ని కూడా అధిగమించవచ్చుని ఈ కార్యక్రమం ద్వారా నిరూపించదలిచామని చెప్పారు. అంతే గాకుండా ఇలాంటి ఇబ్బందులతో భాదపడుతున్న వారి సమస్యలకు సమాధానం ఉందనే విశ్వాసం నెలకొల్పడం కూడా కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఇకపై స్వర పేటిక కోల్పోయిన వారు నిశ్శబ్దాన్ని విడనాడి ధైర్యంగా తమ తమ సాధారణ జీవనాన్ని గడుపవచ్చనే సందేశం ఇందులో ఇమిడి ఉందని అంటూ ఇది ఒక్క సంస్థ పనే అనుకోకుండా ఇతర ప్రాంతాలలోని సంస్థలు కూడా చేపడితే అందరికీ ప్రయోజనం కలుగుతుందని సూచించారు.

## లానెక్సస్, 2024 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన ఆదాయ వృద్ధి నమోదు

హైదరాబాద్, మేజర్ న్యూస్;, 2025 - 2024 ఆర్థిక సంవత్సరంలో కష్టతరమైన గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల మధ్య కూడా, తన ఆదాయాలను గణనీయంగా మెరుగుపరచింది. మినహాయింపులకు ముందు 19.9 శాతం పెరిగి 614 మిలియన్ యూరోలకు చేరుకుంది, ఇది గత సంవత్సరం నమోదైన 512 మిలియన్ యూరోలతో పోలిస్తే గణనీయమైన వృద్ధి. దీని ద్వారా కంపెనీ 2025 జనవరి 20న విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలను ధృవీకరిస్తోంది. ముఖ్యంగా, ఫార్వర్డ్! కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన అధిక సామర్థ్య వినియోగం వ్యయ నియంత్రణ చర్యలు ఆదాయాల పెరుగుదలకు కీలకంగా దోహదపడ్డాయి. దాదాపు అన్ని వ్యాపార యూనిట్లు తమ అమ్మకాల పరిమాణాలను (వాల్యూమ్) పెంచుకున్నప్పటికీ, లానెక్సస్ గ్రూప్ మొత్త అమ్మకాలు 2023లో నమోదైన ఏ6.714 బిలియన్తో పోలిస్తే 2024లో 5.2 శాతం తగ్గి ఏ6.366 బిలియన్కు చేరుకున్నాయి. మేము ఆర్థిక భౌగోళిక రాజకీయ పరిస్థితుల నుంచి వచ్చిన ప్రతికూలతలను విజయవంతంగా ఎదుర్కొన్నాము. మా స్వంత వనరులపై ఆధారపడి ఆదాయాన్ని గణనీయంగా పెంచుకున్నాం ఇది మా నిర్మాణాత్మక చర్యలు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని స్పష్టంగా చూపిస్తుంది. ఈ చర్యలు 2025లో కూడా తమ ప్రభావాన్ని చూపుతాయని మేము ఆశిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్లో విస్తృత స్థాయిలో రికవరీ కనిపించకపోయినప్పటికీ, వచ్చే సంవత్సరంలో మరింత వృద్ధిని సాధించగలమని మేము విశ్వసిస్తున్నాము, అని మిస్టర్. మాథియాస్ జాచెర్ట్, లానెక్సస్ బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ ఛైర్మన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025 కోసం, ఆర్థిక మరియు భౌగోళిక రాజకీయ వాతావరణం సవాలుగా ఉంటుందని లానెక్సస్ ఆశిస్తోంది. ఏదేమైనా, ఫార్వర్డ్! కార్యాచరణ ప్రణాళిక యొక్క కొనసాగుతున్న ప్రభావాల కారణంగా, పూర్తి సంవత్సరానికి ఇబిఐటిడిఏ ముందస్తు మినహాయింపులలో పోర్ట్ఫోలియో-సర్దుబాటు పెరుగుదల 10 శాతం ఉంటుందని గ్రూప్ ఆశిస్తోంది. ఇది 600 మరియు 650 మిలియన్ల మధ్య ఇబిఐటిడిఏ ముందస్తు మినహాయింపులకు అనుగుణంగా

# జైభీమ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

హయత్ నగర్, మేజర్ న్యూస్: అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ వద్ద ఉన్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న జైభీమ్ ర్యాలీ పోస్టర్ను నాగోల్ క్యాంపు కార్యాలయంలో గురువారం టీపీసీసీ ప్రచారకమిటీ సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేశ్, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు గుర్రం కోటేశ్, మేడి ప్రసాద్, కొత్తపల్లి అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ వర్సిటీలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

### సామాజిక సాధికారత ఉత్సవాల వివరాలు వెల్లడించిన విసి ప్రొ. ఘంటా చక్రపాణి

హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని సామాజిక సాధికారత వారోత్సవాలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 5 నుండి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శుక్రవారం నుంచి సోమవారం వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఏప్రిల్ 11న ఉదయం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా 'బీసీ కులగణన, సాధికారత' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం, మధ్యాహ్నం డా. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశీలి అనే అంశంపై మహిళా ప్రముఖులతో సదస్సు, సాయంత్రం సాహిత్య సమ్మేళనం, ఏప్రిల్ 12న డా. బీ.ఆర్ అంబేద్కర్ అండ్ ఇంటర్ సెక్షనాలిటీస్' అనే అంశంపై సదస్సు, సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గ్లోబల్ అలుమిని మీట్ (అంతర్జాల సమావేశం), ఏప్రిల్ 13న ఉదయం రాజ్యాంగ పీఠిక పఠనం; ఏప్రిల్ 14న భారతరత్న డా.బీ.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉదయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి, ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ స్మారకోపన్యాసంలో ముఖ్యవక్తగా డా.కత్తి పద్మారావు ఉపన్యాసం చేస్తారన్నారు. సాయంత్రం గోరటి వెంకన్న ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రొ.చక్రపాణి ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు,మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొనున్నారని వెల్లడించారు.

## ఈనెల 13న జరిగే కంబైన్డ్ డిఫెన్స్ ఎగ్జామినేషన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి-డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో మూడు సెషన్స్లో నిర్వహించే డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్,రెండు సెషన్లలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ,నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డి.ఆర్.ఓ. వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో యు.పి.ఎస్.సి. ఆధ్వర్యంలో ఈనెల 13న జరిగే పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు,రూట్ ఆఫీసర్స్,లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు ,టైం డిపార్టుమెంట్ అధికారులతోకల్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 22 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ పరీక్షలకు 8086 మంది పరీక్షలు రాయనున్నట్లు ఆయన చెప్పారు. డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్ ఉదయం 9.00 గంటలనుంచి 11.00 గంటలవరకు,మధ్యాహ్నం 12.00 గంటలనుంచి 2.30 గంటలవరకు జనరల్ నాలెడ్జ్ పరీక్ష ,సాయంత్రం 4.00 గంటలనుంచి 6.00 గంటలవరకు ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్ పరీక్ష ఉంటుందన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడి, నావల్ ఏకాడమి ఎగ్జామినేషన్ పరీక్షలు ఉదయం 10.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు మ్యాథమెటిక్స్ పరీక్ష,మధ్యాహ్నం 2.00 గంటలనుంచి సాయంత్రం 4.30గంటలవరకు, జనరల్ ఎబిలిటీ టెస్ట్ పరీక్ష ఉంటుందన్నారు. కేంద్రాలకు ముందుగా చేరుకోవాలని,అభ్యర్థులు హాల్ టికెట్తోపాటు గుర్తింపు కార్డుతో రావాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని,సెల్ఫోన్లు వెంట తీసుకురావద్దని అన్ని పరీక్ష కేంద్రాల గెట్లను అర్ధ గంట ముందే మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా తదుపరి శాఖల వారిగా కేంద్రాల్లో నిరంతరం విద్యుత్,మెడికల్ శిబిరాలు, ఆర్టీసి సేవలు,జలమండలిద్వారా తాగునీరును ఏర్పాటు పోలీసు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు డి.సి.పి. భాస్కర్, పర్యవేక్షకులు జహురుద్దీన్, చీఫ్ సూపరింటెండెంట్ల, రూట్ ఆఫీసర్లు, లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు,టైం డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

చేవెళ్ల, మేజర్న్యూస్ (ఏప్రిల్ 10): కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని చేవెళ్ల మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా పీడీఎస్యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భానాపురం రాజేష్ మాట్లాడుతూ....ఉస్మానియా ధ్రువతార, హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఒకవైపు ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ వాళ్లను విద్యకు దూరం చేస్తున్న పరిస్థితుల్లో వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు. మరోవైపు మతోన్మాదానికి వ్యతిరేకంగా మహిళలపై జరిగే లైంగికదాడులకు వ్యతిరేకంగా బిగి పిడికిలి బిగించి పోరాడిన విప్లవ, విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. క్యాంపస్లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలబడ్డారన్నారు. ఆయన 53వ అమరత్వాన్ని స్మరించుకుంటూ ఈనెల ఏప్రిల్ 10నుండి 14వ తేది వరకు వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## స్వర పేటిక తొలగించబడి కోల్పోయిన మాట తిరిగి సాధించవచ్చనే విశ్వాసాన్ని కలిపించే ప్రయత్నం

### బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ,రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ చేపట్టిన వినూత్న కార్యక్రమ ఫలంగా ఎందరికో మాట్లాడే అవకాశం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్వర పేటిక కు వచ్చే క్యాన్సర్ తో భాదపడే కొద్ది మంది పేషెంట్లకు స్వర పేటికను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఏర్పడుతుంది. దాంతో స్వర పేటికను పూర్తిగా తొలగించడం వలన ఆయా రోగులు మాట్లాడే శక్తిని కోల్పోయిన దివ్యాంగులుగా జీవనాన్ని గడపాల్సి వస్తోంది. అయితే ఇటీవల కాలంలో అందుబాటులోనికి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చికిత్సా విధానాల కారణంగా ఇలా మాటను కోల్పోయి ఇబ్బందులు పాలవుతున్న వారికి ఊరట కలిగించి వారు సాధారణ జీవనాన్ని గడిపే అవకాశం ఏర్పడింది. ఈ సదవకాశాన్ని పేషెంట్లకు అందించి తద్వారా వారిని సాధారణ జన జీవన స్రవంతిలో భాగంగా చేయడం ద్వారా గౌరవప్రదమైన, స్వతంత్ర్యమైన జీవనాన్ని గడిపేందుకు దోహద పడేలా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లోని సర్జికల్ ఆంకాలజీ డిపార్మెంట్ లో భాగమైన హెడ్ నెక్ సర్జరీ విభాగం అధిపతి డా. చంద్ర శేఖర రావు నేతృఎత్వంలో ప్రత్యేకమైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఏర్పాటు చేయడం జరిగింది. అంకాలజీ సర్జన్స్, ఫిజిషియన్స్, స్పీచ్ థెరపిస్టులు వంటి వారితో ఏరపడిన ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో భాగంగా ఉంటూ స్వర పేటిక క్యాన్సర్ కారణంగా పూర్తిగా మాట కోల్పోయిన పేషెంట్లను గుర్తించి వారిలో ముందుకు వచ్చిన ఔత్సాహికులను గ్రూపులో సభ్యులుగా చేర్చడం జరిగింది. ఇలా గ్రూపులో భాగస్వాములై పెషెంట్ల అవసరాల కనుగుణంగా వైద్యులు, స్పీచ్ థెరపిస్టులు కలసి చికిత్సను అందించడం ప్రారంభమైంది. పెషెంట్ యొక్క ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడే శక్తిని తిరిగి సాధించడానికి వీలుగా కొన్ని యంత్రాల సహాయం తీసుకోవాల్సిన అవసరం ఏర్పడిన సందర్భాలలో వాటిని అందించడం జరిగింది. సుదీర్ఘ కాలం సాగే ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి పేషెంట్లతో పాటూ వారి కుటుంభ సభ్యులు, స్నేహితుల సహాయ సహకారాలు, మద్దతు ఎంతో అవసరమని గుర్తించిన వైద్య బృఎందం వారిని కూడా ఈ స్వయం సహాయక బృఎందంలో భాగస్వాములుగా చేసింది. వీరందరితో కలసి ప్రారంభించిన ఈ ప్రయోగం రెండు సంవత్సరముల పాటూ నిర్వహించిన పలు శిక్షణా తరగతుల తర్వాత ఆయా పేషెంట్లు ఎంతో నిబద్ధతతో చేసిన కృఎషి ఫలితంగా మంచి ఫలితాలు రావడం మొదలై నెమ్మదిగా ఈ పెషెంట్లు మాట్లాడడం ప్రారంభించారు. అంతే గాకుండా ఇలా మాట్లాడడం మొదలు పెట్టిన వారు తమ తమ సాధారణ జీవనంలో చేయాల్సిన పనులన్నీ గతంలోలా చేయడం మోదలు పెట్టడం ఇంకా సంతోషించదగ్గ విషయం. సాధారణ జీవనంలో భాగంగా కుటుంభ సంబంధిత పనులనే కాకుండా ఉద్యోగ సంబంధిత అవసరాలను కూడా వీరు విజయవంతంగా చేయగలగడం ద్వారా పేషెంట్లే కాకుండా వారి వారి కుటుంభాలు కూడా ఎంతో ప్రయోజనం పొందుతున్నాయంటే అతిశయక్తి లేదేమో. ఇలా ప్రారంభించిన ఈ స్వయం సహాయక గ్రూపులో సభ్యులు పెరిగే కొద్దీ, ఇప్పటికీ ఇందులో పాల్గొని సాధారణ జీవనం గడువుతున్న వారు వాలంటీర్లుగా మారి తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా కొత్త వారిలో ఆత్మ విశ్వాసాన్ని కలుగజేయడమే కాకుండా మంచి రోజులు ముందున్నాయనే నమ్మకం కలిగించడం ద్వారా అందరినీ సరి కొత్త జీవన శైలి వైవు పయనించేలా చూడడంలో కార్యక్రమం విజయం సాధించింది. ఇలా సాధిచిన విజయాన్ని మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి మరియు అందరిలో విస్తృఎతమైన అవగాహన కలిపించడానికి వీలుగా ఈ స్వయం సహాయక బృఎంద సభ్యులు భారతీయ స్వాతంత్ర్య దినోత్సవ నాడు జాతీయ గీతాన్ని ఆలపించడం ద్వారా దేశ భక్తిని చాటటడమే కాకుండా ఇటువంటి ఇబ్బందులతో భాద పడుతున్న వారికి సరైన పరిష్కారం ఉందని తెలిపారు. ఇలా ఈ కార్యక్రమం ఎన్నో మైలు రాళ్లను దాటుకొని ముందుకు సాగుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ స్వయం సహాయక బృఎందం ప్రతి మూడు నెలలకొక సారి కలుస్తూ ఉంది. ఈ కోవలోనే నేడు వీరందరూ బసవతారకం ఆవరణలో సమావేశమైనారు. కార్యక్రమంలో ముందుగా ఇండో అమెరికన్ నర్సింగ్ స్కూలు విద్యార్థులు క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం క్యాన్సర్ సర్వైవర్ సుత్రవే కీర్తి రాణి ద్వారా వీణాగానం అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన క్యాన్సర్ సర్వైవర్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని మిగతా అందరితో సమానంగా జీవించగలుగుతున్నామనే భావన కలుగుతోందని అంతే గాకుండా జీవితంలో అంతా అయిపోతుందున్న సమయంలో తమకు భవిష్యత్తుపై ఆశ కలిగించారని తమ లాంటి వారందరూ ఈ విశ్వాసంతోనే సాగి పోవాలని సూచించారు. ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లోని సర్జికల్ ఆంకాలజీ డిపార్ట్మెంట్ లో భాగమైన హెడ్ నెక్ సర్జరీ విభాగం అధిపతి డా. చంద్ర శేఖర రావు మాట్లాడుతూ ప్రయత్నం చేస్తే ఎలాంటి వైకల్యాన్ని కూడా అధిగమించవచ్చుని ఈ కార్యక్రమం ద్వారా నిరూపించదలిచామని చెప్పారు. అంతే గాకుండా ఇలాంటి ఇబ్బందులతో భాదపడుతున్న వారి సమస్యలకు సమాధానం ఉందనే విశ్వాసం నెలకొల్పడం కూడా కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఇకపై స్వర పేటిక కోల్పోయిన వారు నిశ్శబ్దాన్ని విడనాడి ధైర్యంగా తమ తమ సాధారణ జీవనాన్ని గడుపవచ్చనే సందేశం ఇందులో ఇమిడి ఉందని అంటూ ఇది ఒక్క సంస్థ పనే అనుకోకుండా ఇతర ప్రాంతాలలోని సంస్థలు కూడా చేపడితే అందరికీ ప్రయోజనం కలుగుతుందని సూచించారు. దివ్యాంగులను కూడా సమాజంలో సమాన స్థాయి ఇచ్చేందుకు వీలు కలిపించే ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని బృఎందం ఆకాంక్షిస్తోంది. ఈ కార్యక్రమాలలో డా కె కృఎష్ణయ్య, సీఈఓ, డా. ఫణి కోటేశ్వర రావు, మెడికల్ సూపర్నింటెండెంట్, డా. చంద్ర శేఖర రావు, డా. హేమంత్, డా. జొనాథన్, డా. అనిల్ కుమార్, డా. అభినవ్, స్పీచ్ థెరపిస్టు పార్థ సారథి లతో పాటూ పలువురు వైద్యులు, రోగులు, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ....సర్వే నెంబర్ 25ను పరిశీలించిన సభ్యులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కంచ గచ్చిబౌలి భూమి వివాదంపై సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హైదరాబాద్ లోని ఆ స్థలంలో పరిశీలించింది. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల స్థలాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించింది. ఈ కమిటీలోని సభ్యులైన మాజీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ చంద్రప్రకాశ్ గోయల్, మాజీ మహారాష్ట్ర చీఫ్ వైల్డ్లైఫ్ వార్డెన్ సునీల్ లిమయే రాష్ట్ర అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులతో సమావేశాలు నిర్వహించారు.ఆ స్థలంలోని వృఎక్షసంపద, వన్యప్రాణుల పరిస్థితిని తెలుసుకున్నారు. అది డీమ్డ్ ఫారెస్ట్ కిందకు వస్తుందా లేదా అనే దానిపై ఆరా తీసినట్టు సమాచారం. సుప్రీంకోర్టు కమిటీని కలిసేందుకు విద్యార్థులకు అవకాశం ఇవ్వలేదు. సుమారు గంటపాటు హెచ్ సీయూలో ఉన్న కమిటీ ఇక్కడికి నుండి జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల



కేంద్రానికి బయలుదేరి వెళ్లింది. హెచ్ సీయూ విద్యార్థులు ఐదుగురిని అక్కడికి వచ్చి కలిసి తమ అభిప్రాయాలను చెప్పాలని కమిటీ సూచించింది.

# ఘనంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

### శ్రీవారిని దర్శించుకుంటున్న భక్తులు



కాప్రా:మేజర్ న్యూస్:కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.మారుతీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం 19 వార్షిక బ్రహోత్సవాలను ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. మంగళవారం ఏకదాశి రోజుల ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు శనివారం స్వామివారి పళింపుసేవ, ఉత్సవసమాపర్తితో ముగియనున్నట్లు ఆలయ కమిటీ అర్చకులు తెలిపారు.గురువారం స్వామివారికి సుప్రభాతం, సేవాకాలం, శాంతి ఫరము, హోమము, బలిహరణము,పద్మావతి సమేత గోదాదేవి వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.విష్ణు సహాత్ననామ పారాయణం,స్వామివారి గరుడ వాహన సేవ,తీరువీధి ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుకళ్యాణాన్ని తిలకించేందుకు పరిసర కాలనీల భక్తులు వందలాధిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు

## స్త్రీ సమ్మిట్-2025 ప్రీ ఈవెంట్ బ్రోచర్‌ను విడుదల చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఓ హోట్ స్త్రీ సమ్మిట్-2025 రెండవ ఏడిషన్ స్త్రీ సమ్మిట్ ప్రీ ఈవెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను గురువారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ లాంఛనంగా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈనెల 15వ తేదిన బంజారహిల్స్‌లోని తాజ్ దక్కన్ హెటల్‌లో నిర్వహించే స్త్రీ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమంలో ప్రధానంగా "ఫర్ ఆల్ ఉమెన్ అండ్ గర్ల్స్, రైట్స్ ఈక్వాలిటీ ఎంపవర్‌మెంట్" హెచ్.సి.ఎస్.సి.అనే అంశంపై ప్రత్యేకంగా చర్చిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరి జనరల్ సి. శేఖర్‌రెడ్డి,స్త్రీ తరపున జీతా గోటి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## భారతదేశంలో మొట్టమొదటి కోడింగ్ యుజి ప్రవేశ పరీక్షను ప్రారంభించిన న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ

Newton School of Technology

హైదరాబాద్,మేజర్ న్యూస్ : న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ భారతదేశంలో కోడింగ్ మరియు ప్రాథమిక ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై దృఎష్టి సారించిన మొట్ట మొదటి ప్రవేశ పరీక్ష – కోడింగ్ న్యూటన్ స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (కోడింగ్ )ను ప్రకటించింది. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు గణితంలో లోతైన జ్ఞానం అవసరమయ్యే సాంప్రదాయ పరీక్షల మాదిరిగా కాకుండా, కోడింగ్ ఆచరణాత్మక కోడింగ్ సామర్థ్యాలను అంచనా వేస్తుంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశానికి ఒక ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ మార్గాన్ని అందిస్తుంది. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడం మరియు ప్రోగ్రామింగ్ నైపుణ్యంపై దృఎష్టి సారించి, కోడింగ్ ప్రవేశం సాంప్రదాయ విద్యా స్కోర్ల కంటే నైపుణ్యాలు మరియు సామర్థ్యం ఆధారంగా అంచనాను నిర్ధా రిస్తుంది, విద్యార్థులకు వారి నైపుణ్యాలను మరింత పెంచుకునే అవకాశాన్ని అందిస్తుంది.సోనిపట్, పూణే మరియు బెంగళూరులోని క్యాంపస్లలోని న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశాలకు ఔత్సాహిక సాంకేతిక నిపుణులు మరియు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్మిషన్ కోసం మొట్టమొదటిసారిగా నిర్వహించే ప్రవేశ పరీక్ష, ఆచరణాత్మక ప్రోగ్రామింగ్ పట్ల మక్కువ ఉన్న విద్యా ర్థులకు ఒక వినూత్న మార్గాన్ని అందిస్తుంది, భావనలను గుర్తుపెట్టుకోవడం కంటే ఆచరణాత్మక నైపుణ్యాలను నొక్కి చెబుతుంది. సాంప్రదాయ సబ్జెక్టుల కంటే కోడింగ్కు ఎక్కువ సమయం కేటాయించిన వారి కోసం రూపొందించబడిన ఇది, సాంప్రదాయ మార్గానికి ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది, విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వారి ఆకాంక్షలను మరింత సమగ్రంగా మరియు నైపుణ్యం-ఆధారిత పద్ధతిలో కొనసాగించడానికి సాధికారత కల్పిస్తుంది.

## అందరికీ శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### – బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ ; సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ గురువారం దర్శించుకున్నారు. తన కుమారుడు తలసాని తారక్ జన్మదినాన్ని పురస్కరించుకుని తలసాని సాయి కిరణ్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,నాయకులు జనార్ధన్,చందు,అభిషేక్, రామ్మోహన్,పక్రాష్ ,వెంకటేష్,బాలనరసింహ,శ్రీనివాస్,విట్టల్,పవ్రీణ్,మహేష్,సందీప్,అరుణ్,మ . దు,దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి లావాదేవీలలో చట్టపరమైన స్పష్టత, లోన్ పారదర్శకత కోసం ఉచిత ప్లాట్‌ఫారమ్ ఆవిష్కరించిన హైడ్రా మిషనర్

● సరస్సుల ఆక్రమణలను గుర్తించి ఫుల్ ట్యాంక్ లెవెల్స్ (ఎఫ్‌టిఎల్‌లు) గుర్తించేందుకు శాటిలైట్, రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగించేందుకు ఎన్ఆర్ఎస్‌సితో భాగస్వామ్య ఒప్పందం చేయాలని హైడ్రా యోచిస్తోంది: రంగనాథ్, హైడ్రా కమిషనర్ ● హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం మందగమనానికి హైడ్రాను నిందించడం సబబుకాదని, ఈ రంగ స్థబ్దానికి ఎన్నో కారణాలున్నాయన్నారు రంగనాథ్

● హైడ్రా పోలీస్ స్టేషన్ పక్షం రోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది: ఎ.వి. రంగనాథ్ హైడ్రా కమిషనర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రంగనాథ్, హైడ్రా కమిషనర్ (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను ప్రారంభించారు. ఇది రియల్ ఎస్టేట్ ఆస్తులపై ధృవీకరించబడిన, నిష్పాక్షికమైన చట్టపరమైన, రుణ సమాచారాన్ని అందించే ఉచిత ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్. ఈ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని ఎల్బీనగర్ హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా కార్యాలయంలో జరిగింది. 21 సంవత్సరాల పరిశ్రమ అనుభవంతో హైదరాబాద్‌కు చెందిన హెచ్‌ఆర్సిఎస్ ఇండియా, రెరా-సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ ద్వారా అభివృద్ధి చేయబడింది. ఈ ప్లాట్‌ఫారమ్ ఆస్తి కొనుగోలుదారులు, విక్రేతలు, వాటాదారులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఖచ్చితమైన, పారదర్శకమైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అనేది ఇటీవలి కూల్చివేతల తర్వాత కొనుగోలుదారులలో విస్తృతంగా ఉన్న గందరగోళం, భయాన్ని పరిష్కరించడానికి రూపొందించిన మొదటి-రకం చొరవ. చాలా మందికి వారి ఆస్తి పూర్తి ట్యాంక్ లెవల్ లేదా లేక్ బఫర్ జోన్లలో ఉందా అని ఖచ్చితంగా తెలియదు. ఈ సమాచార అంతరాన్ని తగ్గించడానికి, ప్రజలకు సమాచారం ఇవ్వడం కోసం మా ప్లాట్‌ఫారమ్ రూపొందించబడిందని సీఈఓ హర్షవర్ధన్ తెలిపారు. 150 మందికి పైగా హాజరైన సభను ఉద్దేశించి ఎ.వి. రంగనాథ్ మాట్లాడుతూ

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం మందగమనానికి హైడ్రాను నిందించడం అన్యాయమని రంగనాథ్ ఉద్ఘాటించారు. మార్కెట్లో స్తబ్దతకు హైడ్రా బాధ్యత వహించదు. హైడ్రా ఏర్పడక ముందే చాలా అమ్ముడుపోని ఫ్లాట్లు ఉన్నాయి. ప్రజా ఆస్తులను రక్షించడం, పారదర్శకతను నిర్ధారించడం మా పాత్ర అని ఆయన చెప్పారు. చట్టపరమైన స్పష్టత, రుణ పారదర్శకతను ఉచితంగా అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చినందుకు హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియాను ఆయన అభినందించారు, వారి ప్రయత్నాలను వివాహ మ్యాచ్ మేకింగ్‌తో పోల్చారు - కొనుగోలుదారులకు సరైన ఆస్తి సరిపోలికను సురక్షితంగా కనుగొనడంలో సహాయపడుతుంది. రియల్ ఎస్టేట్ అనేది జీవితకాల పెట్టుబడి, చాలా మందికి కల. జ్ఞానం లేకపోవడం వల్ల ఆ కల చెదిరిపోకూడదు. పారదర్శకత, అవగాహన అవసరం అన్నారాయన. జిహెచ్‌ఎంసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రోడ్లు, కాలువలు, నీటి వనరులు, ఉద్యానవనాలు ఇతర మౌలిక సదుపాయాలతో సహా - ప్రజా ఆస్తులను రక్షించడానికి హైడ్రా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా స్థాపించబడింది. ఇది భారతదేశంలో ఈ రకమైన మొదటి సంస్థ. పూర్తి చట్టపరమైన అధికారాలను కలిగి ఉంది. సరస్సుల ఆక్రమణలను గుర్తించి, ఫుల్ ట్యాంక్ లెవెల్స్ (ఎఫ్టిఎల్‌లు) గుర్తించేందుకు శాటిలైట్, రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగించేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సి)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని హైడ్రా యోచిస్తోందని కమిషనర్ తెలిపారు. ఇది వివాదాలను నివారించడానికి, సహజ నీటి వనరులను రక్షించడానికి సహాయపడుతుంది. చట్టపరమైన అవగాహన ఆందోళనలు యొక్క ప్రయత్నాలకు ధన్యవాదాలు, అంటే ఏమిటో ఈరోజు చాలా మందికి తెలుసు. ఇది కొత్త కాన్సెప్ట్ కాదు, తెలంగాణ వాల్టా చట్టం (2002), పర్యావరణ పరిరక్షణ చట్టం (1986), నీటిపారుదల చట్టం బిల్డింగ్ రూల్స్ వంటి అనేక చట్టాలలో ఇది ప్రస్థావించబడింది - ఇవన్నీ, బంగానార్ జోన్లలో నిర్మాణాన్ని నిషేధించాయి. భూ కబ్జాదారులు, పారదర్శకత లేకపోవడం వల్ల రియల్ ఎస్టేట్ చెడ్డ పేరు తెచ్చుకుందని ఆయన అంగీకరించారు. ఇది మారాలి, ఆయన ప్రజలను దోపిడీ నుండి రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా మిషన్ హైదరాబాద్‌లో ఆస్తిని ఎక్కడ కొనుగోలు చేయాలనే దాని గురించి మీరు గందరగోళంలో ఉంటే, లేదా ప్లాట్లు లేదా బఫర్ జోన్లో వస్తుందా అని ఆందోళన చెందుతున్నట్లయితే, మీ ఆందోళనను మేము అర్థం చేసుకున్నాము. అందుకే మేము హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా.ను సృష్టించాము - మీకు మార్గనిర్దేశం చేయడానికి పూర్తిగా ఉచిత, పారదర్శక వేదిక హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. హెచ్‌ఆర్సిఎస్ ఇండియా ఎలాంటి ఆస్తిని ప్రోత్సహించడం లేదా విక్రయించడం లేదని, అయితే వాటాదారులకు అవగాహన కల్పించడం, సాధికారత కల్పించడం మాత్రమే లక్ష్యంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఇది ఎటువంటి ఖర్చు లేని, నిష్పాక్షికమైన, సమాచార-మొదటి ప్లాట్ఫారమ్, ముఖ్యంగా హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన రియల్ ఎస్టేట్ నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడటానికి ఉద్దేశించబడింది అన్నారాయన. ప్లాట్‌ఫారమ్ అందరికీ చట్టపరమైన స్పష్టత, రుణ పారదర్శకతను నిర్ధారిస్తుంది కొనుగోలుదారులు, రుణదాతలు, ఇతర వాటాదారులు. ఎస్బీఐ సెక్యూరిటీస్ ఏజీఎం రమణ మూర్తి, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్య స్కూల్‌లో ఉత్సహంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్య స్కూల్‌లో ఉత్సహంగా యూ.కే.జీ, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ డా. నాగరాజు గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని అదేవిధంగా వాళ్లు ఇప్పటివరకు ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుంది. కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు . ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారు కానీ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ అనేది యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరువురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏ.జి.ఎం. ఖాసీం అలీ, ప్రీ ప్రైమరీ అకడమిక్ కోఆర్డినేటర్ మహాలక్ష్మి ,ప్రైమరీ కోఆర్డినేటర్ తులసి, హై స్కూల్ కోర్డినేటర్ రమేష్‌లు మాట్లాడుతూ స్కూల్ దశలో ఇది ఒక మరుపురాని జ్ఞాపకం అని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో వారి చదువుపట్ల మరింత భద్యతతో వ్యవహరిస్తారని తెలియపరుస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో డీన్ శ్రీకాంత్, ప్రైమరీ ఇంచార్జి ఎస్. అనూష , పి .పి .టి ఇంచార్జి ఏ. మనిషా , బోధనా, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని పిల్లలందరిని అభినందించారు. ఇందులో భాగంగా శ్రీ చైతన్య స్కూల్స్ ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ గారు , డైరెక్టర్ విద్య, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# గుడ్ న్యూస్.. హైదరాబాదీల ట్రాఫిక్ కష్టాలకు చెక్

హైదరాబాద్, మేజర్‌న్యూస్:హైదరాబాద్ నగర వాసులకు మరో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. సిటీలో ఎక్కడా లేని విధంగా రెండు ఫ్లైఓవర్లపై నుంచి దీన్ని చేపట్టారు. గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా రూ. 200 కోట్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శరవేగంగా పనులు ఐటీ కారిడార్‌లో వాహనదారులకు త్వరలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఎస్ఆర్డీపీ ప్రాజెక్ట్ ద్వారా శిల్పా లేఅవుట్ ఫేజ్ 2 పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. గచ్చిబౌలి అవుటర్ రింగ్ రోడ్డును మొదలుకుని కొండాపూర్ వరకు దాదాపు 1.2 కిలోమీటర్ల మేర చేపట్టిన ఫ్లైఓర్ నిర్మాణ పనులు దాదాపుగా 90 శాతం పూర్తి అయ్యాయి. వచ్చేనెలలో ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభించేందుకు ఇప్పటికే జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 1.2 కిలోమీటర్ల మేర, 24 మీటర్ల వెడల్పుతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతోంది. రాత్రి, పగలు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని జీహెచ్‌ఎంసీ అధికారులు చెబుతున్నారు.

ఫ్లైఓవర్ ప్రత్యేకత ఈ ఫ్లైఓవర్ మల్టీలెవల్ ఫ్లైఓవర్. కింద రెండు ఫ్లైఓవర్లు ఉండగా.. దాని పైనుంచి మూడో ఫ్లైఓవర్‌ను నిర్మించారు. గతంలో ఉన్న గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ కింద ఉండగా.. దాని మీద శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై ఫేజ్ 2 ఫ్లైఓవర్‌ను కొత్తగా నిర్మించారు. ఈ ప్రాజెక్టును అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ఇంజనీరింగ్ నిపుణులు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి వచ్చే వాహనాలు గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో గంటల తరబడి నిరీక్షించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఈ కొత్త ఫ్లైఓవర్ అందుబాటులో వస్తే ఆ వాహనాలు అన్నీ ఈ ఫ్లైఓవర్ మీదుగా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి దాదాపు మూడేళ్లు అవుతున్నప్పటికీ పనుల్లో పురోగతి రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫ్లైఓవర్ పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. గడిచిన ఏడాది వ్యవధిలోనే ఈ ఫ్లైఓవర్ పనులు శరవేగంగా ముందుకు సాగాయి.

# నిరుపేద విద్యార్థులుకు ఆలివ్ మిఠాయి దొరరాజు అందిస్తున్న సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రతి సంవత్సరం కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్న 10వ తరగతి విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వారికి ఆలివ్ మిఠాయి దొరరాజు 1 లక్ష రూపాయలు అందిస్తున్నారు..అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతి లో అందించడానికి ...బాగా చదవండి లక్ష రూపాయలు గెలవండి అనే కర పత్రాన్ని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు చేత ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ఆలివ్ మిఠాయి దొరరాజు పిల్లల లో ఒక మోటివేషన్ తీసుకువచ్చి వారి భవిష్యత్ కు భరోసా ఇవ్వడమే కాకుండా ప్రతి సంవత్సరం వారి తల్లి తండ్రులతో ఉపాధ్యాయుల తో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారిలో ఒక నూతన ఉత్సాహం నింపుతున్నారు అని కొనియాడారు. ఈ సందర్భంగా దొర రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి విద్యార్థులు కు ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు జూమ్ మీటింగ్ ద్వారా నిపుణులు అయిన వారితో విద్యార్థులు కు ఉండే సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపడం జరుగుతుందన్నారు... పదవ తరగతి తర్వాత వారు ఎటువంటి కోర్సులు తీసుకోవాలి స్ట్రాటజీ ఏమిటి, టైం మేనేజ్మెంట్ వంటి వాటికి నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు...

# యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 10):19 సంవత్సరాల యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, పహాడీ షరీఫ్ ప్రాంతానికి చెందిన మార్ల కృష్ణ, తన కుమార్తె మార్ల కళావతి(19) ఈ నెల 9న మధ్యాహ్నం 1: గంటలకు తన భర్తతో తిరిగి వస్తానని ఇంటి నుండి వెళ్లిపోయి, ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఆమె ఫోన్ నెంబర్ కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని ఉంది. అయితే తన కుమార్తెను మన్సూర్ అనే వ్యక్తి ఎక్కడికైనా తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానిస్తూ, మార్ల కృష్ణ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమార్తె తెలుగు హిందీ భాషలు మాత్రమే మాట్లాడుతుందని, ఇంటి నుండి బయలుదేరే సమయంలో ఎరుపు రంగు పంజాబీ దుస్తులు ధరించిందని కృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు.